
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 1, జూన్, 2023 16 పేజీలు


## వరంగల్ హెల్త్ సిటి పనుల వేగం పెంచాలి



16లో.. మీడియా సమావేశంలో మంత్రి హరీష్‌రావు

## 'శిఖం' భూమిని మింగేస్తున్న

# శిఖండులు!



2 లో..

కబ్జాకోరల్లో శిఖం భూమి

యదేచ్ఛగా చంద్రుగొండ శిఖం ఆక్రమణ

ముడుపుల మత్తులో మునిగిన యంత్రాంగం

ప్రభుత్వ ఆశయానికి తూట్లు

చంద్రుగొండ శిఖం భూమి కబ్జా కన్నెత్తి చూడని తహసీల్దార్

ప్రభుత్వ భూమిని రెవిన్యూ అధికారులు కాపాడనట్లయితే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తాం : మాజీ ఎంపిపి అజయ్‌కుమార్

**ప్రభాతవార్తప్రతినిధి, వరంగల్:**
తెలంగాణ రాష్ట్రాన్ని విద్యార్థి,ఉద్యమకారులు 1200 బలిదానాలు, ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణలో ప్రభుత్వ అధికార పార్టీ నాయకులు చెరువు శిఖాలను సైతం కబ్జా చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులే చెరువు శిఖాన్ని కబ్జా చేసి కోట్లకు పడగలెత్తడం మరోవైపు ప్రభుత్వం దశాబ్ధ కాలంలో చేసిన పథకాలు, అభివృద్ధి పనులు ప్రత్యక్షంగా రాష్ట్ర ప్రజలకు వివరించాలని భారీ ఎత్తున వ్యూహ రచన చేస్తుంది.ఇలాంటి సమయంలోనే పర్వతగిరి మండలానికి చెందినటువంటి ఓ ప్రజాప్రతినిధి, నకిలీ పత్రాలను సృష్టించి సాదాబైనామా ద్వారా తన బినామీల పేరుతో సుమారుగా 13 ఎకరాలను పట్టా చేసుకోవడమే కాక గ్రామాలకు తలమానికంగా భావించే చెరువులు శిఖండుల చేతుల్లో పడి మాయమౌతున్నాయి.

## రెండో విడత

# గొర్రెలు అందేనా!

2 లో..

పంపిణీ కోసం గొల్లకుర్మల ఎదురుచూపు!

రెండో విడతలో డీడీలు కట్టింది 30 శాతం లోపే

మొదటి విడత అవకతవకలతో ఆలోచనలో పడిన లబ్ధిదారులు

రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 9న రెండవ విడత గొర్రెల పంపిణీ!



**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గొల్ల కుర్మలకు ఆర్థిక చేయూత అందించాలనే మహత్తర లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 2017లో గొర్రెల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ములుగు జిల్లా వ్యాప్తంగా మొదటి విడుదల 3058 యూనిట్ల గొర్రెలను లబ్ధిదారులకు అందజేశారు.






## మూడు గ్రూపులు

# ఆరు వర్గాలు

ముష్టి యుద్ధానికి తెర లేపిన మూడు గ్రూపుల నాయకులు

పరస్పర దాడులతో పలచన అవుతున్న జిల్లా కాంగ్రెస్

కాంగ్రెస్ మారేనా అంటున్నా సీనియర్ విశ్లేషకులు



8లో..

**వరంగల్, ప్రభాతవార్త :**
ప్రతి పక్షంగా కూడా సరిగాలేని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కొత్త జిల్లా అధ్యక్ష నియామకంతో ఒకరిపై ఒకరు పరస్పరం దాడి చేసుకుని ఇతర పార్టీల ముందు చులకన అవుతున్నారు. జిల్లా కాంగ్రెస్ పదవి ప్రమాణ స్వీకారంలో గ్రూపు తగాదాలు భుగ్గుమన్నాయి.







# 'శిఖం' భూమిని మింగేస్తున్న శికండులు!

(మొదటి పేజీ తరువాయి..)



కబ్జాదారుల కండ్లు పడటంతో చెరువు శిఖం భూములతో ప్రభుత్వ భూమిలో ఆక్రమణకు గురవుతున్నాయి. కొందరు పట్టా భూముల పేరుతో మరికొందరు శిఖం భూమిని చదును చేసి యదేచ్ఛగా రిసార్టులను కట్టడం కోసం సాగు చేస్తున్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ చెరువు కబ్జాకు గురైంది. దీంతో చెరువు విస్తీర్ణం తగ్గిపోయింది. రెవిన్యూ రికార్డుల ప్రకారం 675 సర్వే నెంబర్‌లోని చెరువు శిఖం 197 ఎకరాల 30 గుంటలు ఉండగా అందులో దాదాపు 20 నుంచి 30 ఎకరాల వరకు కబ్జాకు గురైనట్లు సమాచారం, చెరువు కింద దాదాపు వెయ్యి ఎకరాలు ఆయకట్లు విస్తీర్ణం సాగు అవుతుండగా కబ్జాకు గురికావడంతో ప్రతి యేటా సాగు విస్తీర్ణం తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాకతీయుల కాలం నాటి చెరువులు కొంత మంది అక్రమదారుల చేతుల్లో కబ్జాకు గురై వెల వెల పోతున్నాయి. ఇంత జరుగుతున్నా సంబందిత రెవిన్యూ, నీటి పారుదల యంత్రాంగం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో అక్రమదారులకు అడ్డు లేకుండా పోతుంది. ఎల్‌వోసీల పేరిట ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న రెవిన్యూ అధికారులే అక్రమార్కులకు అండగా నిలవడంతో వారి ఆగడాలకు హద్దు లేకుండా పోయింది. శిఖం భూములు దర్జాగా కబ్జా చేసి భూమిని సాగు చేస్తున్నా పట్టించుకునే నాథుడు లేకపోవడంతో రైతన్నలు సంబందిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని చంద్రుగొండ చెరువు కబ్జాకు గురికావడం మండలంలోని స్థానిక రెవిన్యూ ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.

### కన్నెత్తి చూడని అధికారులు....

ప్రభుత్వ శిఖం భూములు కబ్జా కాకుండా చూడాల్సిన రెవిన్యూ అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇంతకు ముందు పనిచేసినా అధికారులు శిఖం భూములను పట్టాగా రికార్డులో మార్చినట్లు మండల వ్యాప్తంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నా చితక రైతులపై కఠిన చర్యలు తీసుకుంటున్న రెవిన్యూ అధికారులు ఏకంగా 30 ఎకరాలకు పైగా భూమి కబ్జాకు గురైనా ఏమాత్రం పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. దర్జాగా కబ్జా చేయడమే కాకుండా పంటలను సాగు చేస్తున్నా అధికారుల కళ్లకు కనిపించడం లేదా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని చెరువుల విస్తీర్ణం నానాటికి తగ్గిపోతుండటంతో ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వ ఆదాయానికి తూట్లు...

మిషన్ కాకతీయతో చెరువులను పునరుద్దరించాలని భావిస్తుంటే అధికారులు మాత్రం కబ్జాకు గురవుతున్న చెరువులను రక్షించడంలో పూర్తిగా విఫలం అయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు. కబ్జాదారులు దర్జాగా చెరువు శిఖం భూములపై కన్నసినా క్షేత్ర స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుంది.





### కబ్జా చేస్తే కఠిన చర్యలు: మౌనిక ఇరిగేషన్ ఎఇ...

చెరువులు కబ్జాకు గురైనట్లు విషయం ఇప్పటి వరకు మా దృష్టికి రాలేదు. శిఖం భూములను కబ్జా చేసినట్లు తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. కబ్జా అయిన భూములను గుర్తించి వాటి రక్షణ చేపడుతాం. చెరువులను కబ్జా చేసినట్లు సర్వేలో తేలితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం.

### కబ్జా భూమిని సందర్శించని తహసీల్దార్...

ప్రభుత్వ భూమి కబ్జా గురైనట్లు వార్త పత్రికలు ప్రకటించగా నెక్కొండ మండల తహసీల్దార్ అట్టి భూమిపై పట్టిపట్టనట్లు వ్యవహరించడంలో ఆయన యొక్క తీరు పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారుగా 30 ఎకరాల భూమి కబ్జా గురైనట్లు అట్టి భూమిని కాపాడాల్సిన తహసీల్దార్ తన కార్యాలయంలో కబ్జాకు గురి చేసిన వ్యక్తితో సంప్రదింపులు జరపడం అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైన తహసీల్దార్ భూమిని సందర్శించి హద్దులు చూపించి ప్రభుత్వ భూమిని కాపాడాల్సిందిగా కోరుతున్నారు.

### చెరువును సర్వే చేయాలి: మాజీ ఎంపి గటిక అజయ్‌కుమార్



వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని చంద్రుగొండ శివారులో 675 సర్వే నెంబర్ గల భూమిని బిఆర్ఎస్ ప్రభుత్వ అధికార పార్టీ ప్రజాప్రతినిధి కబ్జా చేయడం నెక్కొండ మండల వ్యాప్తంగా రైతులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. చెరువు శిఖం భూములు కబ్జా కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి అంతే గాకుండా నకిలీ దృవీకరణ పత్రాలు సృష్టించి సాదాబైనామా ద్వారా పట్టాలు ఎక్కించుకున్న ఆ ప్రజాప్రతినిధిపై చర్యలు తీసుకొని నిరుపేద గిరిజన కుటుంబాలకు యొక్క భూమిని రక్షించి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. చెరువు శిఖం భూముల్లో అనేక మార్లు రెవిన్యూ అధికారులకు పిర్యాదు చేశాం కాని ఎవరు పట్టించుకోవడం లేదు దీంతో కొంత ఆ ప్రజాప్రతినిధి ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా ఇష్టారీతిన కబ్జా చేశారు. చెరువును సర్వే నిర్వహించి కబ్జా కోరల్లో నుండి తప్పించాలని ఆయన కోరారు. లేని యెడల బిజెపి పార్టీ తరుపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# వరంగల్ హెల్త్ సిటి పనుల వేగం పెంచాలి

**ప్రభాతవార్త, హన్మకొండ:**

వరంగల్ హెల్త్ సిటీ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం మీడియా సమావేశంలో మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తదితరులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా పనులు వేగంగా జరగాలని అధికారులకు ఆదేశించారు. వెయ్యి మంది కార్మికులు నిర్మాణ పనుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. 2100 పడకలు వచ్చేలా డిజైన్‌మార్పు చేశామని, 800 పడకలు, సూపర్ స్పెషల్ బెడ్స్ ఉన్నాయని 14లక్షల, ఎస్ఎఫ్‌టి నిర్మాణం పూర్తయిందన్నారు. దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయని 36 రకాల స్పెషాలిటీ సేవలు అందిస్తామని, వరంగల్ నుండి హైదరాబాద్‌కు వైద్యం కోసం పోవాల్సిన అవసరం లేదన్నారు. నిమ్స్‌లో, ఇతర కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఎలాంటి అత్యాధునిక సేవలు ఉన్నాయో అవన్ని వరంగల్ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో అందనున్నాయని ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా 6 లేన్ రోడ్డు నిర్మాణం చేపడుతూ ఎమెర్జెన్సీ సర్వీసుల కోసం అంబులెన్స్‌లు, ట్రామా కేర్‌లోకి సులువుగా వెళ్లే విధంగా ఉండేందుకు ప్రత్యేకమైన డెడికేటెడ్ రహదరి ఎంట్రెన్స్‌లు ఉంటాయన్నారు. కిడ్నీ, లివర్ తదితర మార్పిడి చికిత్సలు జరిగినప్పుడు పేషెంట్ బందువులు ఉండేందుకు వీలుగా హాస్పిటల్ ఆవరణంలో 250మంది ఉండేవిధంగా అన్ని సౌకర్యాలతో ధర్మశాల నిర్మాణం ఏర్పాటు చేస్తామన్నారు. 4800 కిలో వాట్స్ పవర్ సప్లయ్‌కి అనుగుణంగా 6వేల కిలో వాట్స్ సామర్థ్యం గల జనరేటర్ ఏర్పాటు, 1200 కిలో లీటర్ల సామర్థ్యంతో ఎస్‌టిపి ప్లాంట్ ఏర్పాటు 800 కిలో లీటర్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు 400 రెసిడెన్స్ డాక్టర్లకు స్పెషల్ రూమ్స్, 450మందితో సమావేశం పెట్టగలిగేలా కాన్ఫరెన్స్ హాల్ ఏర్పాటు, హెల్త్ యూనివర్సిటితో పాటు సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి వరంగల్‌లో ఉండటం గర్వకారణమన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాడు వరంగల్‌లో ఒకే ఒక్క కేఎంసి ఉండేది ఈ రోజు ఏడు మెడికల్ కాలేజిల్లో ఈ విద్యా సంవత్సరంలో అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఇంకా ఒకటి మెడికల్ కాలేజి ములుగులో వచ్చే విద్యా సంవత్సరానికి ఇవ్వ బోతున్నామని వరంగల్‌పై సీఎం కేసిఆర్‌కు ప్రత్యేక అభిమానమని ఒకప్పుడు నియోజకవర్గంగా ఉన్న ములుగులో సైతం ఇప్పుడు మెడికల్ కాలేజి ఏర్పాటు చేయడం దేశంలోనే రికార్డు అన్నారు. మెడికల్ కాలేజి ఏర్పాటు వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్యతో పాటు ఒక్కో కాలేజితో 2వేల మంది ఉపాధి దొరకనుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గల ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజి ఏర్పాటు చేశామన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో మెడికల్ కాలేజిలు ఏర్పాటు చేయడం దేశంలోనే రికార్డు అన్నారు. రిమోట్ ఏరియాల్లోని ప్రజలకు కూడా అత్యుత్తమ సేవలు అందించాలని మన ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు. ఈ ప్రాంత విద్యార్థులు అక్కడి కాలేజిల్లోనే చదవడం మా లక్ష్యమన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 2958 ఎంబిబిఎస్ సీట్లు ఉంటే కాని ఇప్పుడు 8340 ఎంబిబిఎస్ సీట్లకు అడ్మీషన్లు చేయబోతున్నాం. దాదాపు మూడు రెట్లు ఎంబిబిఎస్ సీట్లు పెరిగాయన్నారు. వైద్య విద్య కోసం రష్యాకో చైనాకో పోవాల్సిన అవసరం లేదు. మన రాష్ట్రంలోనే చదువుకునే అవకాశం మన ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు 70 శాతం నమోదు అవుతున్నాయన్నారు. కేసిఆర్ కిట్, ఆరోగ్య లక్ష్మి, న్యూట్రీషియన్ కిట్స్, డాక్టర్ల నియామకం ఇవన్ని సౌకర్యాలు కల్పించడం వల్ల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకం పెరిగిందన్నారు. వైద్యం కోసం ప్రభుత్వం 13వేల కోట్ల రూపాయలను కేటాయించడం వల్ల వైద్య సేవలు మెరుగుపడ్డాయన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చాలా కష్టపడుతున్నారు. ఇదే స్ఫూర్తితో 70 శాతం నుండి మరింత శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా కృషి చేయాలన్నారు. చాలా రాష్ట్రాల్లో ఇంకా ఇళ్లలోనే డెలివరీలు జరుగుతున్నాయని మన రాష్ట్రంలో ఇనిస్టిట్యూషన్ డెలివరీలు అవుతున్నాయని కేంద్రం గుర్తించి అభినందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి దయాకర్, మేయర్ గుండుసుధారాణి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, శాసన సభ్యులు ఆరూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# రెండో విడత గొర్రెలు అందేనా!

(మొదటి పేజీ తరువాయి..)

నత్తనడకలో సాగిన మొదటి విడత గొర్రెల పంపిణీ వ్యవహారంపై మొదట విడత లబ్ధిదారులు గొర్రెలు పొందడానికి నెలల తరబడి ఎదురు చూశారు. అప్పటి ఈ ప్రభావం రెండో విడత గొర్రెల పంపిణీ సకాలంలో ఉంటదో .. లేదోనని డీడీలు కట్టేందుకు చాలా మంది లబ్ధిదారులు సంకోచిస్తున్నారు. ఇప్పటి వరకు ములుగు జిల్లాలో 30 శాతానికి లోపే డీడీలు కట్టారు. మొదటి విడతలో జరిగిన అవకతవకలతో లబ్ధిదారులు రెండో విడతపై సరైన ఆసక్తి చూపడం లేదని క్షేత్రస్థాయి పరిశీలనలో తేటతెల్లమైంది. ఈ పథకం ద్వారా లబ్ధిపొందిన గొల్ల కురుమలు ప్రభుత్వం ద్వారా పొందిన గొర్రెల ద్వారా ఉపాధి మరింత పెంచుకోవాలని ఆశించినా వారు అనుకున్నట్టుగా ఫలితం రాలేదు. ఇస్తున్న పైసలు సరిపోవన్న కారణంగా గొర్రెలను తగ్గించి ఇచ్చారు. వచ్చిన గొర్రెలు ఒక్కడి వాతావరణానికి తట్టుకోలేక కొన్ని చనిపోయాయి. ఈ కారణంగా కొందరు కాపరులు తమకు వచ్చిన గొర్రెలను తక్కువైనా సరే దళారులకు అమ్మేసుకున్నారు. మా ధనం చెల్లించిన తరువాత నెలల తరబడి గొర్రెల రాక కోసం ఎదురుచూపులు చూస్తూ కాపరులు ఇబ్బందులు పడ్డారు. కొందరు తాము చెల్లించిన వాటాను వాపసు తీసుకున్నారు. ఆ తరువాత హుజురాబాద్ ఉప ఎన్నికప్పుడు రెండో విడత గొర్రెలు పంపిణీ చేస్తామని సర్కారు ప్రకటించింది. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మరోమారు రెండో విడత గొర్రెలు పంపిణీ చేస్తామని సర్కారు ప్రకటించింది. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మరోమారు రెండో విడత గొర్రెలను ఇస్తామని ప్రకటించడం ఎన్నికల కమిషన్ అడ్డుకోవడంతో, బిజేపీ పార్టీ అడ్డుకున్నదని చెబుతూ ఎన్నికల్లో అధికార పార్టీ లబ్ధి పొందింది. అయితే రెండో విడత గొర్రెల పంపిణీలో యూనిట్ విలువను పెంచడంతో పాటు రాయితీని పెంచింది. మొదటి విడతలో యూనిట్ విలువ రూ.1.25 లక్షలు కాగా, లబ్ధిదారుడి వాటా రూ.31,250 చెల్లించారు. రెండో విడతలో యూనిట్ విలువను రూ.1.75 లక్షలుగా పెంచి లబ్ధిదారుడి వాటాను 25 శాతానికి పెంచి రూ.43,750లు డీడీలు తీసి ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. కాగా, రెండో విడత గొర్రెల పంపిణీ కోసం కలెక్టర్ జిల్లా స్థాయిలో కమిటీని ఏర్పాటు చేస్తున్నారు. గొర్రెల యూనిట్ల రవాణా కోసం టెండర్లను ఇటీవల పూర్తి చేశారు. మొదటి విడతలో ఏర్పడిన ఇబ్బందులను దృష్టిలోఓ పెట్టుకున్న గొల్ల కుర్మలు ఈ సారి కూడా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందేమోనని అనేక అనుమానాలతో ఈ పథకంపై అనాసక్తితో వెనకడుగు వేస్తున్నట్లు క్షేత్రస్థాయిలో తెలుస్తుంది. లబ్ధిదారుడు తన వాటా డబ్బులు రూ.43,750లు డీడీ చెల్లించిన 10 రోజుల్లోనే గొర్రెల పంపిణీ ఉంటుందని ప్రభుత్వం ప్రకటించినా అంతగా నమ్మడం లేదు. గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మాదిరిగానే ఇప్పుడు కూడా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇది ఒక జిమ్మిక్కుగా మారుతుందేమోనని తీరా డబ్బులు చెల్లించిన తరువాత తమకు గొర్రెలు రాకుండా పోతాయని వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో లబ్ధిదారుల వాటాగా చెల్లించే మొత్తం డీడీ రూపంలో ఉండగా గొర్రెలు రాని పక్షంలో మార్చుకొనే వీలుండేది. ఈ దఫా లబ్ధిదారుల వాటాలను జిల్లా కలెక్టర్‌ల ఖాతాలలో జమ చేస్తుండడంతో తమకు గొర్రెలు రాకపోతే డబ్బులు తిరిగి రావేమోనని పునరాలోచనలో పడ్డారు.

**–డా.కే.విజయభాస్కర్, జిల్ల పశువైద్య మరియు సంవర్ధక శాఖ అధికారి**



ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వానికి 683 మంది రెండవ విడత గొర్రెలు పొందడానికి డీడీలు కట్టారు. మిగతా లబ్ధిఆరులు కూడా డీడీలు కట్టేందుకు ముందుకు వస్తున్నారు. రెండో విడత గొర్రెల పంపిణీపై కాపర్లకు అవగాహన కల్పిస్తూ వారికి వర్చువల్ ఐడీలు ఇస్తున్నాం. జూన్ 9వ తేదీన లాంఛనంగా 6 యూనిట్లు పంపిణీ చేస్తున్నాం. ఈ కార్యక్రమం రాష్ట్రమంతా కూడా జూన్ 9వ తేదీనే అమలు చేస్తున్నారు.

# విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి



**గూడూరు, మే 31, ప్రభాతవార్త**

మండలంలోని తేజావత్‌రాంసింగ్‌తండాలో భూక్య యాకుబ్‌కు చెందిన దుక్కిటెద్దు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. గ్రామశివారులో ఆరోజు మేతకై వెళ్లిన ఎద్దు ఆ ప్రాంతంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తగలడంతో విద్యుద్ఘాతానికి గురై మృతి చెందినట్లు తండా వాసులు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ కిందికి ఉండి ప్రమాదకరంగా ఉందని దాని ఎత్తులో పెట్టాలని గతంలో విద్యుత్ అధికారులను కోరినప్పటికీ ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదని గ్రామానికి చెందిన బిజెవైఎం జిల్లా నాయకుడు బానోతు భాస్కర్ ఆరోపించారు. దుక్కిటెద్దు మృతి వల్ల రైతు యాకుబ్‌కు నష్టం సంభవించిందన్నారు. ఇదిలా ఉండగా ఈ సంఘటనపై వివరాలు సేకరించిన విద్యుత్ అధికారులు రైతుకు నష్టపరిహారం చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరిపై ఆరోపణలు చేస్తే సహించం



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిపై ఆరోపణలు చేస్తే సహించబోమని మహనీయుల ఆశయ సాధన సమితి అధ్యక్షుడు బొంకూరి కైలాసం అన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కైలాసం మాట్లాడారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని అన్నారు. దళితుడినని చెప్పుకుంటూ బొంకూరి సురేందర్ (సన్నీ) చేస్తున్న అక్రమాలు తమకు తెలుసునని విమర్శించారు. విగ్రహాల పేరుతో ఎవరెవరి దగ్గర ఎంతెంత వసూలు చేశాడో తెలుసునని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో మూడవసారి ముచ్చటగా ఎమ్మెల్యేగా గెలిపించి సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పైసలిస్తే తాను ప్రెస్‌మీట్ పెట్టలేదని, ప్రజల కోసం కష్టపడి పని చేస్తున్న దాసరి కోసం పెట్టడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కల్వల మల్లేష్, దాసరి కిషన్, అరికిళ్ల లక్ష్మణ్, కండె కర్ణాకర్, కాదాసి లింగమూర్తి, మంథని వెంకటేష్ తదితరులున్నారు.

# బీరప్ప స్వామి గుడికి మైక్ సెట్ వితరణ



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో బీరప్ప స్వామి గుడికి బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ మైక్ సెట్ అందజేశారు. గుడికి మైక్ సెట్ అడుగగానే వెంటనే స్పందించి మైక్ సెట్ ఇచ్చినందుకు బీరప్ప స్వామి గుడి కమిటీ సభ్యులు ఏగోలపు సదయ్య గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం అధ్యక్షులు మెండ చెన్నయ్య యాదవ్, దాడి రవి యాదవ్, నరేష్ యాదవ్, పుట్ట కనకయ్య యాదవ్, దేవయ్య యాదవ్, చిరంజీవి యాదవ్, కిరణ్ యాదవ్, ఉంద్రాల లక్ష్మయ్య యాదవ్, పంబాల వీరయ్య యాదవ్, మెండే గంగయ్య యాదవ్, పుట్ట దేవయ్య యాదవ్, బిజెపి నాయకులు మెండే సతీష్, మెండే అనిల్, బోయిని సంతోష్, మెండే కుమార్, పంబాల లక్ష్మణ్, పుట్ట నాగరాజు, పుట్ట శ్రీనివాస్, వేల్పుల శ్రీనివాస్, సంకరి కుమారస్వామి, దాడి రాజు తదితరులున్నారు.

### జమ్మికుంట మార్కెట్ యార్డును

# సందర్శించిన మాజీ మార్కెట్ చైర్మన్ సమ్మిరెడ్డి



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మార్కెట్ యార్డ్‌ను బుధవారం మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి సందర్శించారు. ఆయన రైతులకు భరోసా కల్పించి త్వరితగతిగా మార్క్‌ఫెడ్ మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉత్తర తెలంగాణలో అతిపెద్ద మార్కెట్ యార్డ్ అయినా జమ్మికుంట మార్కెట్‌లో వెను వెంటనే మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని అధికారులతో మాట్లాడారు. రైతులను అప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకుని మార్కెట్ యార్డు అంతా కలియ తిరిగారు. అకాల వర్షాలు వచ్చే ప్రమాదం ఉన్నదని రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని, రైతులు అధైర్య పడవద్దని, తెలంగాణ సిఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని అన్నారు. మార్క్‌ఫెడ్ మొక్కజొన్నల కొనుగోలుకు 350 కోట్లు కేటాయించారని తెలిపారు. కాబట్టి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, మార్కెట్ యార్డులోనే అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నాయకులు ఆవుల తిరుపతి, మార్కెట్ సెక్రటరీ రెడ్డి నాయక్, మార్కెట్ సిబ్బంది, మార్క్‌ఫెడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**లింగాలఘణపురం, మే31 ప్రభాతవార్త :**

అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలోని ఆర్‌టీసీ కాలనీలో బుధవారం వెలుగుచూసింది. సంఘటనకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలోని ఆర్‌టీసీ కాలనీలో తాండ్ర శ్రీకాంత్(28) అనే అతను తాను అద్దెకు ఉంటున్న ఇంట్లో బుధవారం ఉదయం 7.30గంటలకు మృతిచెంది ఉన్నట్లు సమాచారం వచ్చినట్లు తెలిపారు. యువకుడి మృతిపై అతడి తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ

**-నేటి యువత పొగాకు, ఉత్పత్తులకు బానిసలు కావద్దు**

**-ములుగు ఎమ్మెల్యే సీతక్క**




**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

నేటి యువత పొగాకు ఉత్పత్తులకు బానిసలు కావద్దని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. జాతీయ పొగాకు నియంత్రణ దినోత్సవం సందర్భంగా బుధవారం పసర, గోవిందరావుపేట పిహెచ్సీల సిబ్బంది ఆధ్వర్యంలో పసర గ్రామంలో ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు ఎమ్మెల్యే సీతక్క పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ.. నేటి యువత పొగాకు, మద్యపానం, మాదకద్రవ్యాలు వంటి వాటికి దూరంగా ఉండి క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని ఆస్వాదిస్తూ జీవతంలో ఒక నిర్మాణాత్మకమైన గౌరవప్రదమైన సంస్థలలో స్థిరపడి నలుగురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. పొగాకు వల్ల అనేక రకాల జబ్బులు దరి చేరుతాయని అందుకే వాటికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిడి ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, పిహెచ్‌సిల వైద్యులు డాక్టర్ సుకుమార్, డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ మధు, సిహెచ్‌ఓలు సదానందం, సురేష్, సంపత్‌రావు, హెచ్‌ఈ తిరుపతయ్య, సంపత్, హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ అందచేత



**రఘునాథపల్లి, మే31 ప్రభాతవార్త :**

ఇటీవల తైక్వాండో మాస్టర్ గడ్డం వెంకటస్వామి శిక్షణలో తైక్వాండోను పూర్తి శిక్షణ పొందిన 50మంది విద్యార్థులకు బుధవారం జనగామ జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యుడు, జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు మారజోడు రాంబాబు చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తైక్వాండోకు మంచి ఆదరణ లభిస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతోపాటు శరీర ధారుఢ్యం పెంపొందుతుందని ఆయన తెలిపారు. క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఉన్నత ఉద్యోగాల్లో ప్రత్యేక స్థానంతోపాటు కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయని ఆయన అన్నారు.

# ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు కృషి

**-శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు**

**-షటిల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానం**



**కాటారం, మే 31, ప్రభాతవార్త**

ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని కాటారం మండలకేంద్రంలోని ఆదర్శనగర్‌లో షటిల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ప్రథవ బహుమతి బాలు, సాయి, ద్వితీయ బహుమతి విజయ్, ప్రవీణ్‌లు కైవసం చేసుకున్నారు. ఉత్తమ ప్లేయర్‌గా కుమార్ అత్యంత ప్రతిభ కనబరిచారు. కాగా శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు విజేతలకు మెమంటోలు అందజేసి అభినందించారు. ఈసందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ..రానున్న రోజుల్లో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తామని క్రీడాకారులకు హామీ ఇచ్చారు. రకీడాకారులు శ్రీనుబాబును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ డివిజన్ కార్యదర్శి కదారి విక్రమ్, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్, ఒడిపిలవంచ సర్పంచ్ కోడి రవి కుమార్, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు గద్దం కొమురయ్య, శ్రావణ్, రాజ బాబు, కిరణ్, శ్రీకాంత్, లచ్చిరెడ్డి, క్రీడాకారులు కుమార్, గట్టయ్య, రమేష్, మహేందర్, నందు, నవీన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.






## మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్

**చిట్యాల, మే 31, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ బుధవారం సందర్శించారు. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన మక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్రాన్స్‌ఫోర్ట్‌లో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, నిర్వాహకులు చూడాలని ఆదేశించారు. అసిస్టెంట్ కలెక్టర్ వెంట సివిల్ సప్లై డిటీ రజాక్, ఆర్ఐ రాజు, ఐకేపి అధ్యక్షురాలు ఉమ, రైతులు తదితరులు ఉన్నారు.

## ఛలో వరంగల్‌ను విజయవంతం చేయండి

**-ఎంఎస్‌పి మండల ఇంచార్జ్ చంద్రగిరి అశోక్**

**కాటారం, మే 31, ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం ఈనెల 4న ఉమ్మడి వరంగల్ జిల్లా మహ సభకు మాదిగలు, మాదిగ ఉపకులాలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంఎస్‌పి కాటారం మండల ఇంచార్జ్ చంద్రగిరి అశోక్ బుధవారం తెలిపారు. ఈమేరకు కాటారం మండలకేంద్రంలో మాట్లాడినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు మంతెన చిరంజీవి, మంతెన రాకేష్, ఆకాష్, నరేష్, రమేష్, శ్రీను, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## కర్ణవేదన మహోత్సవంలో పాల్గొన్న పుట్ట మధు

**మహముత్తారం, మే 31, ప్రభాతవార్త**

మహముత్తారం మండలంలోని మహబూబ్‌పల్లి గ్రామంలో బౌతు సుజాత-మహేందర్‌ల కూతూరు లహర్య కర్‌నవేదన మహోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు పాల్గొని చిన్నారని ఆశీర్వదీంపజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బౌతు సుజాత, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

**లక్ష్మీదేవిపల్లి, మే 31 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహణలో భాగంగా జూన్3వ తేదీన శనివారం తెలంగాణ రైతు దినోత్సవం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. బుధవారం మండలంలోని లోతువాగు గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అభిమన్యుడు, జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం



**కాటారం, మే 31, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల హనుమాన్ ఆలయ పున:నిర్మాణంలో భాగంగా గారెపల్లి గ్రామానికి చెందిన కీ.శే. చీమల కనుకమ్మ-లచ్చయ్యల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, మనవలు, మనుమరాండ్ల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అధ్యాత్మిక దైవ చింతన అన్నదాన కార్యక్రమంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## బిల్లా రమేష్ ఆధ్వర్యంలో రూ.30వేలు ఆర్థికసాయం

**ఎడ్యుకేషన్ కేయూ, మే31 ప్రభాతవార్త :**



వరంగల్ టూ వీలర్ మెకానిక్ ఎండి.బాబర్‌కు కుమార్తె జన్మించిన సందర్భంగా టూ వీలర్స్ మెకానిక్స్ వరంగల్ ప్రెసిడెంట్ బిల్లా రమేష్ ఆధ్వర్యంలో బుధవారం బాబర్‌కు రూ.30వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో టూ వీలర్స్ మెకానిక్స్ ప్రెసిడెంట్ బిల్లా రమేష్‌తోపాటు ఎండి.అన్వర్, ఎండి.అక్బర్, ఎస్‌డి.ఫిరోజ్, పండు, షఫీ, కిషన్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రైతుల ధర్నా..

**-తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్**

**రేగొండ, మే 31, ప్రభాతవార్త**

అకాల వర్షాలు, వడగండ్ల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని మొత్తం ఒక గింజ తరుగు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆయా గ్రామాలకు చెందిన రైతులు బుధవారం పరకాల-భూపాలపల్లి జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ప్రతినిధి ఏనుగు రవీందర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రేపటి దశాబ్ది ఉత్సవాలలో వీసీచే జాతీయ పతాకావిష్కరణ

**ఎడ్యుకేషన్ కేయూ, మే31 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జూన్ 2వ తేదీ ఉదయం 8గంటలకు విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేస్తారని రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం సెనెట్ హాల్‌లో ఉదయం 8.20గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని కార్యక్రమానికి బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని రిజిస్ట్రార్ తెలిపారు.

# జూన్ 4న హన్మకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కరపత్రాల ఆవిష్కరణ






పర్వతగిరి, మే 31, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో ఎంస్పీ మండల కో ఇంచార్జి జిల్లా ధర్మయ్య మాదిగ ఆధ్వర్యంలో మాదిగ ఉపకులాల ఆకాంక్ష ఎస్సీల వర్గీకరణ సాధించుకోవడమే అంతిమ లక్ష్యం అని వరంగల్ ఉమ్మడి జిల్లా మహా సభ కరపత్రాల ఆవిష్కరణ చేశారు.దీనికి ముఖ్య అతిథిగా ఎంఎస్పీ వరంగల్ జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ఒత్తిడి పెట్టి చివర గట్టమైన ఎస్సీల వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింప చేసే విధంగా పోరాటాన్ని ఉధృతం చేయాలని జూన్ 4న హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఆడిటోరియం మైదానం మహాసభకు ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరైతారు.వరంగల్ జిల్లాలోని మాదిగ ఉపాకులాలు,ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ ప్రజాస్వామిక వాదులు,ప్రజలు అత్యధికంగా హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు గోలి సుధాకర్ మాదిగ, జిల్లా అనిల్ మాదిగ, బోట్ల వెంకన్న మాదిగ, బోట్ల రమేష్ మాదిగ, లింగాల యాకయ్య మాదిగ, చిన్నపెల్లి దుర్గయ్య మాదిగ, ఎల్లయ్య మాదిగ, సింగారపు సారయ్య మాదిగ, సింగారపు భాస్కర్ మాదిగ, గాడిపెల్లి చేరాలు మాదిగ, కొల్లూరి వీరయ్య, ముడిదం వీరయ్య, రంగు వెంకటేశ్వర్లు,వాళ్కు నాయక్ పాల్గొన్నారు.



## మంత్రి హరీష్‌రావుకు ఘన స్వాగతం

ప్రభాతవార్త- హన్మకొండ:

వరంగల్ హన్మకొండ జిల్లాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం, భూమి పూజ, మీటింగ్ తదితర కార్యక్రమాల్లో మంత్రి ఎర్రబెల్లితో కలిసి పాల్గొనేందుకు జిల్లాకు చేరుకున్న ఆర్థిక వైద్య ఆరోగ్య మంత్రి హరీష్‌రావుకు స్వాగతం పలికిన ప్రభుత్వ చీఫ్‌విప్ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే అరూరి రమేష్, మేయర్ గుండు సుధారాణి, పలువురు బీఆర్ఎస్ నాయకులు, అనంతరం మంత్రి హరీష్‌రావు ఖమ్మం రోడ్డులోని ఫాదర్ కొలాంబో మెడికల్ సైన్సెస్ కళాశాలను ప్రారంభించి వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న హెల్త్ సిటి పనులను పర్యవేక్షించారు.

## కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజ్ చేయాలని మంత్రి హరీష్‌రావుకు వినతి

ఎడ్యుకేషన్ కేయూ, మే31 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలోని 12విశ్వ విద్యాలయాలల పని చేస్తున్న 1335 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని చెప్పి బుధవారం ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావును హన్మ కొండలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అంద చేయడం జరిగిందని అసోసియేషన్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ టి.నాగయ్య, లక్ష్మారెడ్డి, ఓ.రవీందర్, మధుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలను ఆగం జేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

రాయపర్తి, మే 31, ప్రభాతవార్త



పండిన పంటను కొరుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని మధ్యదళారులకు అమ్మవద్దని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని ఏ మిల్లర్లు కొనకుండా వెనక్కి పంపించడంలో అన్నదాతలు ఆగమవుతున్నారని టిపిసిసి సభ్యులు లకవాత్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు.బుధవారం మండలంలోని తిరుమలాయపల్లి గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో తిరుమలాయపల్లి రైతులు కేతిరెడ్డి కృష్ణారెడ్డి, కొంక శ్రీనివాస్ వశపాక మల్లయ్యలతో మాట్లాడారు.ధాన్యం కొనుగోలు కేంద్రానికి సన్న వడ్లు కేఎస్ఎం 1638 రకం కాంటా పెట్టినారని కొనుగోలు కేంద్రం వారు వడ్లను 42.200కేజీలు కాంట పెట్టినారు.అట్టి ధాన్యాన్ని లారీలో లోడ్ చేసుకొని మిల్లర్ వద్దకు తీసుకెళ్లారు. మీ వడ్లను మిల్లర్లు తీసుకోవడానికి ముందుకు రావడంలేదని ఐకేపి4 వారు చెప్పగా అనగా మేము తరుగు కోసం కటింగ్ కూడా చేసుకోమని ఒప్పుకున్నాము. తరుగు కటింగ్ మొదట 43.00 కేజీలు అంటే ఒకే అన్నాము, తెల్లవారి యాజమాన్యం వారు తీసుకొమ్మంటే 44.00 కేజీలకు సైతం ఒప్పుకున్నాము. అయినా తిర్మాలాయపల్లి ఐకేపి వారు ఏమిల్లు వారు తీసుకోవడం లేదని లారీని తిరిగి పంపించారు. లారీ రిటర్న్ ఖర్చు దిగుమతి ఖర్చు మమే భరించుకున్నామన్నారు. గతంలో తిర్మలాయపల్లి గ్రామంలో ప్రైవేటు వారికి వడ్లు కాంతా పెట్టి రైతులపై చర్యలు తీసుకున్నారు. ఐకేపికి మాత్రమే వడ్లు కాంతా పెట్టాలని ప్రైవేటు దళారికి ధాన్యం అమ్మవద్దని స్టేషన్‌లో పిర్యాదు కూడా చేశారు. మేము వడ్లను మధ్య దళారికి అమ్మకుండా ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే మా లారిని రిటర్న్ పంపించారు. ముందుగా ఐకేపి సెంటర్ నుండి ఫస్ట్ లారి తడిసి మొలకలతో నిండిన లారీ కాంతా అయిందని ఆ లారీ కూడా కటింగ్ చేసే అప్రూవ్ అయిందని కానీ మా లారీ ధాన్యం నాణ్యంగా ఉన్న అప్రూవల్ చేయించలేదని వారు వాపోయారు. మా ధాన్యమున్న లారీ రిటర్న్ వచ్చిన విషయం డీఎంకే, పీడీకి తెలియదు. ఐకేపి సెంటర్ వారు లారీ అప్రూవల్ కాకపోతే వారిపై అధికారులకు తెలియజేయాలి కాని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ధాన్యం తీసుకొని విషయాన్ని ఎవరికి చెప్పలేదు. మా ధాన్యాన్ని మిల్లర్లు తీసుకునే విధంగా చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని రైతులు విన్నవించారు. రైతుల వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, నాయకులు, జినుగు రత్నాకర్‌రెడ్డి, కుమారస్వామి, మందపురి మహేందర్, గుగులోతు యాకుబ్, వెంకన్న పాల్గొన్నారు.

## కాంట్రాక్టు అధ్యాపకుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆవిర్భావం

ఎడ్యుకేషన్ కేయూ, మే31 ప్రభాతవార్త :



కేయూ వేదికగా తెలంగాణలో వివిధ యూనివర్శిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్ కోసం పనిచేయడానికి వివిధ యూనివర్శిటీలు వివిధ సంఘాలు సంయుక్తంగా స్టేట్ జేఏసీ చైర్మన్‌గా డాక్టర్ ఎ.పరుశరాం (ఉస్మానియా), డాక్టర్ కరుణాకర్‌రావు (కేయూ), కోచైర్మన్‌గా డాక్టర్ వేల్పుల కుమారస్వామి (ఓయూ) వివిధ యూనివర్శిటీల నుంచి దాదాపు 25మంది ప్రతినిధులను ఎన్నుకోవడం జరిగింది. మంగళవారం కాకతీయ యూనివర్శిటీలోజరిగిన ఛలో కాకతీయ యూనివర్శిటీ రాష్ట్ర సదస్సు సందర్భంగా పలు యూనివర్శిటీలకు చెందిన వివిధ ప్రతినిధులు తమ ఆలోచనలను పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ ఏర్పాటు చేసుకుని తీర్మాణాలు కూడా చేయడం జరిగింది. రాష్ట్రంలో అన్ని యూనివర్శిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధికారులను తక్షణమే రెగ్యులర్ చేయాలని, వరంగల్‌లో సీఎం ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభించాలని, వివిధ యూనివర్శిటీలకు బ్లాక్ గ్రాంట్‌లను పెంచాలని, ప్రతీ సంవత్సరం యూనివర్శిటీలో జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని ఈసందర్భంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ బి.సతీష్, డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ అరూరి సూర్యం, డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ దత్తహరి, డాక్టర్ చింత శ్యాం, డాక్టర్ యశ్వంత్‌రావు, డాక్టర్ పి.వెంకటేశ్, డాక్టర్ సురేష్‌నాయక్, ఆనంద్, రాజేశ్వరి, డాక్టర్ సాదు రాజేష్, కొత్తవినీత పాండే, డాక్టర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

రాయపర్తి, మే 31, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి అన్నారు.బుధవారం రాయపర్తి మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మండల స్థాయి సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాధ్యమనుకున్న రాష్ట్రాన్ని సాధించి సుసాధ్యం చేసిన సీఎం కేసీఆర్,రాష్ట్రావతరణ దశాబ్ధి ఉత్సావాలను ఓ పండుగలా నిర్వహించాలని అన్నారు.రాష్ట్రావతరణ జరిగి 10 ఏండ్లు పూర్తాయిన సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం ఇచ్చిన నియమనిబంధనలు,శాఖల వారీగా పండుగ వాతావరణంలో రోజుకో కార్యక్రమం చొప్పున మొత్తం 21 రోజు పాటు తెలంగాణ సాధించిన విజయాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రతీ రోజు ఒక రంగానికి ప్రాధాన్యం కల్పించాలని ప్రజలకు తెలిపేలా నిర్వహించాలని అధికారులతో ఇతర అధికారులను ఇంచార్జిలుగా నియమించడం జరిగింది అన్నారు.రాష్ట్రావతరణ దశాబ్ధి ఉత్సవాలు పల్లెపల్లెనా జరగాలని,ఆయా గ్రామాల్లో ప్రభుత్వం ఖరారు చేసిన 23 రోజుల పాటు ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, రాయపర్తి పీఏసీఎస్ చైర్మన్ కుందూరెఉ రామచంద్రా రెడ్డి, తాహసీల్దార్ కుసు సత్యనారాయణ, ఎంపీడీఓ జి కిషన్, ఎస్ఐ బండారి రాజు, ఎంపీఓ తుల రామ్మోహన్ , ఏఒ వీరభద్రం, ఎంఈఓ నోముల రంగయ్య, సర్పంచ్‌లు గారే నర్సయ్య, రెంటాల గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ..నిబద్ధత..అంకితభావం ఉద్యోగి పనితనానికి గీటురాయి



ఎడ్యుకేషన్ కేయూ, మే31 ప్రభాతవార్త :

నిజాయితీ..నిబద్ధత..అంకితభావం ఉద్యోగి పనితనానికి గీటురాయి అని కేయూ వైస్ చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ ఉద్యోగులు పదవి విరమణ సందర్భంగా విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన పదవీ విరమణ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రస్తుత ఉద్యోగులు వారి లక్షణాలను పొనికి పుచ్చుకోవాలని అన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర అభినందనీయమని అన్నారు. ఈసందర్భంగా తెలుగు విభాగ ఆచార్యులు ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు ఆచార్య జె.మధుకర్, రికార్డు కీపర్ కె.యాకయ్య, మాలి టి అయిలయ్య, కామాటిలు కె.సమ్మయ్య, మజీద్ ఉన్నీస్ బేగం ఉన్నారు. అనంతరం ఉద్యోగులను ఘనంగా శాలువా, జ్ఞాపిక, బోకేతో సన్మానిచారు. కార్యక్రమంలో ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, నవీన్, రాజేశ్వర్‌తోపాటు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రజాస ంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల సంయోజకులుగా వ్యవహరించారు.

# లక్ష్మినర్సింహస్వామి దేవాలయంలో ధ్వజస్థంబ ప్రతిష్టాపన

**ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా- ఎమ్మెల్యే పెద్ది**

**మహాన్నదాన కార్యక్రమం**

దుగ్గొండి, మే 31, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపేట యోగానంద లక్ష్మినర్సింహస్వామి దేవాలయంలో బుదవారం నాటికి నాల్గవ రోజుకు చేరుకుంది. వేద పండితులతో ఘనంగా పూజలు నిర్వహించారు. యోగానంద లక్ష్మినర్సింహస్వామి దేవాలయంలో ధ్వజస్థంబ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిత్యహోమం, మహాపూర్ణాహుతి, యంత్రప్రతిష్ట ధ్వజస్థంబ ప్రతిష్ట అనంతరం శ్రీలక్ష్మినర్సింహస్వామి కళ్యాణ మహోత్సవం, తీర్థ ప్రసాద గోష్టి చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఆలయ అభివృద్ధి కోసం రూపాయలు ఐదు లక్షలు తన నిధుల నుండి మంజూరి చేస్తామని హామి ఇచ్చారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్, పూజారులు మరింగంటి అరుణ్‌కుమార్, రాంకీ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సొసైటి చైర్మన్, సుకినె రాజేశ్వర్‌రావు, ఎన్ఆర్ఐ టిఆర్ఎస్ సెల్ నాయకులు శానబోయిన రాజ్‌కుమార్, తిరుపతి, సొదారపు శోభన్‌బాబు, దొనపాటి విజేందర్, సొదారపు రాజు, తడుక సందీప్, తోటకూరి నాగరాజు, నవీన్, తోటకూరి శ్రీనివాస్, దండు రవి, పోశాల పాణి, పాలడుగుల రాజేందర్, శ్రీనివాస్, చారి, ఎల్లయ్య, మోడెం రాజమౌళి, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, సొదారపు రవికుమార్, బీరం ప్రభాకర్‌రెడ్డి, శంకేశి కమలాకర్, తోటకూరి రాజు, గిన్నె భాస్కర్, సింగతి రాజన్న, సొదారపు బాలయ్య, అక్కపెల్లి సాంబశివుడు గంగాడి అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి



నల్లబెల్లి, మే 31, ప్రభాతవార్త

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని నాటి ఉద్యోగి స్నేహితులు పేర్కొన్నారు. నాడు మండల కేంద్రంలోని నెలకొల్పిన కాకతీయ గ్రామీణ బ్యాంక్ బ్రాంచిలో 1985 జూన్ నెలలో మేనేజర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన పి.సుధీర్‌కుమార్ మల్లి నేడు పదోన్నతిలో భాగంగా ఓ.ఎస్.ఫోర్ట్ చీఫ్ మేనేజర్‌గా పనిచేస్తూ ఆడిటర్‌గా బుదవారం స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులు విధులు నిర్వర్తిస్తూ బుదవారం పదవీ విరమణ పొందారు. ఇందులో భాగంగా నాటి నల్లబెల్లి గ్రామానికి చెందిన మిత్రులు గత పాత స్మృతులను గుర్తు చేసుకుంటూ సుధీర్‌కుమార్ సుజాత దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ తాను గతంలో ఇక్కడ మేనేజర్‌గా పనిచేసి మల్లి ఇదే బ్యాంకులో నేడు పదవీ విరమన పొందడం సంతోషంగా ఉందని 1985లో తాను పనిచేసిన కాలంలో ఉన్న నల్లబెల్లి గ్రామానికి చెందిన మిత్రులను కలుసుకోవడం, వారి మధ్య పదవీ విరమణ పొందడం ఆనందకరమని ఆయన పేర్కొన్నారు. అనంతరం సిబ్బంది, స్నేహితులు గ్రామస్తులు, సుధీర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బ్యాంక్ ఇంచార్జి మేనేజర్ అనిల్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ నిఖిల్‌ప్రకాష్, క్యాషియర్ నవీన్, శిక్షణ క్యాషియర్ సాయినందకర్, మిత్రులు గుగ్గిల్ల రమేష్, రామ్మోహనచారి, గోనెల నరహరి, గ్రామస్తులు, ప్రమోద్, రాకేష్, శ్రీనివాస్, రవీందర్, రామకృష్ణ, సురేష్, రాజు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ దాతలకు ఘన సన్మానం

నల్లబెల్లి, మే 31, ప్రభాతవార్త

ఇటీవల మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో ప్రతిష్ట కాబడిన కంఠమహేశ్వరస్వామి విగ్రహ దాతలను మెకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. లెంకాలపల్లి గ్రామానికి చెందిన ఏరుకొండ మంజుల సదయ్య దంపతులు కుమారుడు మునీశ్వర్‌గౌడ్ మమత దంపతులు విగ్రహ దాతలుగా ఉండటంతో వీరికి సన్మానం చేపట్టినట్లు రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జీవితబీమా పథకం గడువు తేదిని పొడగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నర్సంపేట నియోజకవర్గంలో గౌడ కులస్తుల ఓటరు శాతం



ఎక్కువగా ఉందని అయినా గౌడ సోదరులు రాజకీయంగా ఎదగక పోవడం చాలా బాదాకరమన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా గౌడ బాందవులు ఐక్యమత్యంగా ఉండి ఎన్నికల్లో నిలబడిన ప్రతి గౌడ బాందవున్ని గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెరుమాండ్ల రాజ్‌కుమార్‌గౌడ్, స్థానిక గౌడ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

**మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మోకు దెబ్బ నాయకులు..**

మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి తల్లి గోమ్లి ఇటీవల మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ పరామర్శించడంతో పాటు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట జిల్లా నాయకులు, మండల నాయకులు, స్థానికులు ఉన్నారు.

# దశాబ్ది సంబరాలు వైభవంగా జరుపుకోవాలి

చెన్నారావుపేట, మే 31, ప్రభాతవార్త

తెలంగాణ ఏర్పడిన తర్వాత సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా దశాబ్ది సంబరాలు ఘనంగా జరుపుకోవాలని వరంగల్ జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షుడు చెన్నారావుపేట ఎంపిపి బాదావత్ విజేందర్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల విజయవంతం కోసం మండల పరిషత్ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని జూన్ 2 నుండి 21 రోజుల పాటు రోజుకో రకమైన కార్యక్రమంలో ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలందరిని భాగస్వాములను చేస్తూ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో



ఎంపిడివో భారతి, ఏవో సూర్యనారాయణ, ఐబి ఎఇ సురేష్, ఏపివో అరుణ, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## వివిధ శుభకార్యాలయాలకు హాజరైన ఎమ్మెల్యే దంపతులు



నల్లబెల్లి, మే 31, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుమ్మడి వేణు గృహ ప్రవేశకార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి స్థానిక జడ్పిటిసి జడ్పి ఫ్లోర్‌లీడర్ స్వప్న దంపతులు హాజరై వేణు దంపతులను ఆశీర్వదించడంతో పాటు నూతన దుస్తూలను వారికి అందజేశారు. అనంతరం మండలంలోని ఆసరవెల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు కన్నబోయిన వేణు కూతురు సారి పంక్షన్‌కు హాజరై ఆ చిన్నారిని ఆశీర్వదించారు. వీరి వెంట ప్రజాప్రతినిదులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా అధ్యక్షులుగా ఎర్రబెల్లి స్వర్ణ పదవీ బాధ్యతల స్వీకారం



నర్సంపేట, మే 31, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా అధ్యక్షులుగా ఎర్రబెల్లి స్వర్ణ పదవీ బాధ్యతల స్వీకారం సందర్భంగా వరంగల్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, వరంగల్ జిల్లా ఇన్చార్జ్ శోభారాణి, జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, పిసిసి సెక్రెటరి సౌజన్య, జంగా రాఘవ రెడ్డి, దోమ్మటి సాంబయ్య పాల్గొనగా ఎర్రబెల్లి స్వర్ణని శాలువాతో సత్కరించిన నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, నాంపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణ జయంతి వేడుకలు

చెన్నారావుపేట, మే 31, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో బుదవారం సూపర్‌స్టార్ దివంగత కృష్ణ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని సూపర్‌స్టార్‌కృష్ణ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం పలువురికి పండ్ల పంపిణీ చేపట్టారు. ఇందులో ఎస్ఐ తోట మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణ అసోసియేషన్ బాద్యులు గొడిశాల స్వామి, ఎడ్ల రమేష్, ఎడ్ల కుమారస్వామి, సురేష్, శ్యామ్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## స్థానికులకే ఉద్యోగావకాశాలు కల్పించాలి

**యాక్ జిల్లా అధ్యక్షుడు పంబిడి శ్రీధర్ రావు**



**ములుగు, మే 31, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాలోని స్థానిక నిరుద్యోగులకే ఉద్యోగావకాశాలు కల్పించాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ జిల్లా అధ్యక్షుడు పంబిడి శ్రీధర్ రావు అన్నారు. జిల్లాలోని నిరుద్యోగులు విద్యా, ఉద్యోగ అనుభవం కలిగి ఉండి దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఆయా ఉద్యోగాలలో స్థానికేతరులను నియమించుకోవడం సరైందని కాదని ఆయన తెలిపారు. ములుగు జిల్లాలో సఖి కేంద్రం నిర్వహణకు ఎన్జీవో ను ఎంపిక చేసినప్పటి నుండి ఇప్పటివరకు కౌన్సిలర్, సీఏ, అడ్మినిస్ట్రేషన్ సెంటర్ మరియు పారా మెడికల్ ఉద్యోగాలలో స్థానికేతరులను నియమించారని ఆయన పేర్కొన్నారు. డిడబ్ల్యుసిడి నందు పనిచేసే కౌన్సిలర్, అకౌంటెంట్, పీఓ ఐసీ, సోషల్ వర్కర్స్ తదితర ఉద్యోగాలలో స్థానికేతరులు, దివ్యాంగులు, వయోవృద్ధుల విభాగంలో ఎఫ్ఆర్ఓ లలో స్థానికేతరులను నియమించడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలు చేయబడుతున్న మిషన్ శక్తి లో భాగంగా ఉమెన్ హాబ్‌లో వివిధ కేటగిరీల్లో ఉద్యోగాలు భర్తీకి దరఖాస్తులు తీసుకున్నారు. కానీ ఇట్టి ఉద్యోగాలకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని కొత్తగా ఏర్పడిన నూతన జిల్లా పరిధిలోని స్థానిక అభ్యర్థులను మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. స్థానికేతరులను ఉమ్మడి జిల్లా అభ్యర్థుల దరాఖాస్తులను తిరస్కరించారు. కానీ ములుగు జిల్లాలో మాత్రం ఉమ్మడి వరంగల్ జిల్లా వారికి అవకాశం కల్పించారు. దీనివల్ల స్థానికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, కావున కలెక్టర్ వెంటనే స్పందించి తగిన విచారణ జరిపించి స్థానికేతరులను తొలగించి జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలసిన స్థానిక నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని శ్రీధర్ రావు కోరారు.

## పిఏసిఎస్ డైరెక్టర్ అచ్చ సత్యనారాయణను పరామర్శించిన కుడుముల



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**
మంగపేట మండలం కొత్తపేట(చేరుపల్లి) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పిఏసిఎస్ డైరెక్టర్ అచ్చ సత్యనారాయణ అపెండిక్స్ ఆపరేషన్ చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సత్యనారాయణను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ పరామర్శించి, యోగక్షేమలు అగిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కేక్కం జగదీష్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, మండల యూత్ నాయకులు ముప్పారపు సందీప్, జానపట్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**-సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం అందించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా**

**ములుగు రూరల్ ప్రభాతవార్త:**
మృతురాలి కుటుంబానికి ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సాయం అందించి, సహృదయాన్ని చాటుకున్నారు. ములుగు మండలం పందికుంట గ్రామపంచాయతీ పరిధి శివతండ గ్రామానికి చెందిన ధారవత్ చిలకమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా బుధవారం వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని, కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను పరామర్శించిన సీతక్క

**అగ్నిప్రమాదంలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి**

**తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి**

**కాంగ్రెస పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క**



**ములుగు, మే 31, ప్రభాతవార్త :**
విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో అబ్బాపూర్ గ్రామానికి చెందిన రైతుల మొక్కజొన్న సుమారు 12 ఎకరాలు కాలిపోయి నష్టపోగా ఎమ్మెల్యే సీతక్క బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నష్టపోయిన రైతులు భాస్కర్, రాజేందర్, కుమార స్వామి, సురేందర్ రాజయ్య, చిన్న ఓదెలుకు ప్రభుత్వం ఎకరానికి రూ. 50 వేలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. రైతు బంధు వలన చిన్న సన్నకారు రైతులకు ఎలాంటి లాభం లేదని, వందల ఎకరాలు ఉన్నవారికి ఉపయోగం అని ఆమె తెలిపారు. తడిచిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. అనంతరం జాకారంలోని రైతుల వరి ధాన్యం పరిశీలించారు. రైతులు పండించి ప్రతి గింజను, తడిచిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలిపారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు రూ. 20 వేలు పరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ ప్రసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, నల్లెల భరత్ కుమార్, జిల్లా నాయకులు చింతనిప్పుల బిక్షపతి, మాజీ సర్పంచ్ నల్లెల ఆనంద్, ఉపసర్పంచ్ నల్లెల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామపంచాయతీ ఏర్పాటుకు ఆమోదం తెలిపిన గ్రామసభ



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
రాంపూర్ గ్రామపంచాయతీ ఏర్పాటుకు గ్రామసభలో ఆమోదం తెలిపారు. బుధవారం మండలంలోని పసర గ్రామపంచయాతీ కార్యాలయంలో ఉపసర్పంచ్ బద్దం లింగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ప్రజా తీర్పు అశేష ప్రజానీకం హాజరై చేతులెత్తి ఆమోదం తెలిపారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అధికారులంతా ఆసీనులై ఉండగా పంచాయతీ కార్యదర్శి గ్రామసభ నిర్వహణపై ప్రజలకు వివరించారు. ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ.. గిరిజనేతర ప్రాంతమైన రాంపూర్ గ్రామస్తులు, గతంలో పసర నాగారం షెడ్యూల్ పంచాయతీ పరిధిలో ఉంటూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ రాంపూర్ ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుపై మార్చి 27న జిల్లా పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ ఏర్పాటు చేసామని తెలిపారు. గ్రామసభకు సంబంధిత వ్యక్తులు పూర్తి సమాచారంతో సర్పంచ్‌తో సహా వార్డు సభ్యులు హాజరుకావాలని తెలియపరచడం జరిగిందన్నారు. గ్రామసభకు హాజరైన ప్రజానీకం అధికారులు సూచించిన విధంగా చేతుల ఎత్తే పద్ధతి ద్వారా కానీ, సంతకాల ద్వారా కాని తమ అభిప్రాయాలను తెలియపరచవచ్చని అన్నారు. అనంతరం ఎస్ఐ సిహెచ్.కరుణాకర్‌రావు మాట్లాడుతూ.. కేవలం అభిప్రాయ సేకరణ కొరకు మాత్రమే గ్రామసభ జరుగుతుందని, ఎవరైనా ఎలాంటి అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నం చేసిన ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్ట ప్రకారంగా శిక్ష అరుపులని అన్నారు. అనంతరం గ్రామసభలో పంచాయతీ ఏర్పాటుపై ప్రజలను తీర్పు కోరగా హాజరైన జనం ముకుమ్మడిగా చేతులు పైకెత్తి అనుకూల సంకేతం ఇచ్చారు. అనంతరం సంతకాల సేకరించి అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ మమత, ఎంపీఓ సాజిదా బేగం, పంచాయతీ కార్యదర్శి పి.శరత్‌బాబు, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రామప్పకు ముప్పు తెచ్చే ఓపెన్ కాస్ట్‌ను రద్దు చేయాలి

**కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన రామప్ప పరిరక్షణ కమిటీ**

**కన్వీనర్ ఆకిరెడ్డి రామ్మోహన్ రావు, కో కన్వీనర్ నల్లెల రాజయ్య**



**ములుగు, మే 31, ప్రభాతవార్త :**
ప్రపంచ వారసత్వ రామప్ప గుడికి సింగరేణి కంపెనీ ఓపెన్ కాస్ట్ మైనింగ్ ద్వారా ముప్పు వాటిల్లుతుందని, దానిని వెంటనే రద్దు చేయాలని రామప్ప పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆకిరెడ్డి రామ్మోహన్ రావు, కో-కన్వీనర్ నల్లెల రాజయ్య ములుగు జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్యకు బుధవారం వినతి పత్రం అందజేశారు. దీనితో స్పందించిన కలెక్టర్ సింగరేణి కంపెనీకి అన్ని అనుమతులు ఉన్నాయని, చివరిగా పాలంపేట డెవలప్ మెంట్ అథారిటీ అనుమతి నిరాకరణతో ప్రస్తుతానికి నిలిచిపోయిందని తెలిపారు. ఎన్జీఆర్ఐ, ఏ.ఎస్.ఐ ల సైంటిస్టులచే భగర్భ పరిశోధనలు చేయించే పనిలో ఉన్నామన్నారని, ఓపెన్ కాస్టు వలన రామప్ప గుడికి ముప్పు అనే అపోహలు పెట్టుకోవద్దని ఆయన అన్నారు. అనంతరం కన్వీనర్ రామ్మోహన్ రావు విలేకరులతో మాట్లాడుతూ వెంకటాపురం సమీపంలో ఉన్న ఓపెన్ కాస్టు మైనింగ్ వలన బాంబు బ్లాస్టింగ్‌లకు భూ ప్రకంపనలు సంభవించి ఇసుక పునాదులపై నిర్మాణమైన అత్యద్భుత శిల్ప విశ్వవిద్యాలయం నెలకూలీ పోయే ప్రమాదముందని తెలిపారు. ఎన్జీఆర్ఐ, ఎ.ఎస్.ఐ శాస్త్రవేత్తలు పరిశోధన జరిపి ప్రభుత్వ రంగ సంస్థ ఐనా సింగరేణికి అనుకూలంగా నివేదిక ఇచ్చినట్లయితే రామప్ప గుడి పెను ప్రమాదంలో పడే అవకాశం ఉందని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మైనింగ్‌ను రద్దు చేయించాలని కోరారు. కో కన్వీనర్ నల్లెల రాజయ్య మాట్లాడుతూ రామప్ప గుడికి ముప్పు తేబోతున్న ఓపెన్ కాస్టు రద్దు కోసం ప్రజలు ఆధ్యాత్మిక వాదులుగా, శిల్ప సౌందర్య పిపాసులుగా, పురాతత్వ కట్టడాల పరిరక్షకులుగా, పర్యావరణ ప్రేమికులుగా ముందు వరుసలో ఉండి ఓపెన్ కాస్టు హఠావో రామప్ప గుడి బచావో ఉద్యమంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామప్ప పరిరక్షణ కమిటీ సభ్యులు ముంజాల బిక్షపతి, నామాల చంద్రమౌళి, నల్లెల కృష్ణ మూర్తి, బి. సాంబయ్య, వి. శ్రీనివాస్, ఇ. శంకర్, టి. శ్రీధర్, సంతోష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పోలీస్ ట్రయల్



**ములుగు, మే 31, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా ములుగు ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్‌లో పోలీస్ గౌరవ వందనం స్వీకరణ బుధవారం ట్రయల్ చేశారు. పరేడ్ కమాండర్‌గా ఆర్.ఐ కిరణ్ ఎంటిఓగా వ్యవహరించారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఘనమైన ప్రదర్శన ఇచ్చేలా పోలీస్ సిబ్బంది సాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్ సదానందం, ఆర్.ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్.ఐ ఆపరేషన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలు అలంబిస్తున్న కేంద్రం

## కార్మిక యుద్ధభేరిలో మంత్రి హరీష్‌రావు




ప్రభాతవార్త- హన్మకొండ

హన్మకొండలో ఫాదర్ కొలంబో వైద్య కళాశాలను మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావులు ప్రారంభించారు. పాల్గొన్న చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎంపి దయాకర్, మేయర్ సుధారాణి,ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ఫాదర్ కొలంబో కళ నేడు నెరవేరిందన్నారు. ఉద్యమ సమయం నుండి నేను దీని గురించి వింటున్నా అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కుల మతాల తేడా లేకుండా అందరికి సమాన అవకాశాలు ఇస్తున్నారన్నారు. 60 ఏళ్లలో మూడు ప్రభుత్వ కాలేజీలు ఉంటే 9 ఏళ్లలో 21కి చేరింది. నాడు ప్రభుత్వ, ప్రైవేటులో మొత్తం 20 మెడికల్ కాలేజీలు ఉంటే నేడు 55కు చేరాయి, ఎంబిబిఎస్ సీట్లు నాడు 2950 నేడు 8340 సీట్లు వరంగల్ నగరంలో మూడు మెడికల్ కాలేజీలు ఉంటే నగరం అయింది. తెలంగాణ రావడం వల్ల సీఎం కావడం వల్ల ఇది సాధ్యమైందన్నారు. మెడికల్ కాలేజీ అంటే 500 పడకల ఆసుపత్రి వస్తుందన్నారు. దీంతో ఇక్కడి వారికి ఉపాధి వస్తుందన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందన్నారు. భూపాలపల్లి, జనగామ, ములుగులో మెడికల్ కాలేజీలు వస్తున్నాయన్నారు. ఉత్తర తెలంగాణకు ఎంతో వైద్య సేవలు అందించేందుకు హెల్త్ సిటీ నిర్మాణం 11వందల కోట్లతో జరుగుతుందన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వ మద్దతు పూర్తిగా ఉంటుందన్నారు. మీరు సీఎం కోసం ప్రార్థన చేయాలి, అండగా ఉండాలన్నారు. మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ పాత మిషన్ ఆసుపత్రి మించి కొలాంబో ఆసుపత్రి పని చేయాలని కోరుతున్నామన్నారు. ప్రజలకు ఉచితంగా మంచి వైద్యం ఇస్తారని నమ్మకంతోనే ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు వచ్చారన్నారు. వలంబిస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖామంత్రి హరీష్‌రావు విమర్శించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక యుద్ధ బేరి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి వర్యులు హరీష్‌రావు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కార్మికులకు అన్ని రకాలుగా అండగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, బిఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపి పసునూరి దయాకర్, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, శ్రీనివాస్‌రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సభలను జయప్రధం చేయండి

**తొర్రూరు రూరల్, మే 31, ప్రభాతవార్త**

ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్ల పూర్తి అయిన సందర్భంగా జూన్ 1నుండి 30వరకు మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించనున్నందున బిజెపి శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం పల్లెకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నవభారత నిర్మాణం కేవలం నరేంద్రమోదితోనే సాధ్యం అన్నారు. భారతను విశ్వగురువు స్థానంలో నిలిపేందుకు అహర్నిశలు కృషిచేస్తున్న ప్రధాని మోదికి ప్రతి ఒక్కరు బాసటగా నిలువాలన్నారు. రైతులను మోసం చేస్తున్న మిల్లర్లపై మంత్రి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే స్పందించి డబ్బులు వసూలు చేస్తున్న మిల్లర్‌లను సీజ్‌చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ పెదగాని సోమయ్య, పూసల శ్రీమాన్, పరుపాటి రాంమోహన్‌రెడ్డి, బొమ్మనబోయిన కుమార్, మధుసూదన్‌రెడ్డి, యాకయ్య, పైండ్ల రాజేష్, రాజ్‌కుమార్, నవీన్, సంతోష్, శివ, సురేష్, వెంకన్న, రాజు, శివసాయి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూరు రూరల్, మే31, ప్రభాతవార్త**

ప్రతిభావంతులైన క్రీడాకారులు వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతశిఖరాలకు ఎదగాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. బుధవారం సమ్మర్ శిక్షణ క్యాంపులో ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులకు ఉచిత వేసవి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వారికి ప్రోత్సాహకంగా ఆటదుస్తులు, వస్తువులు, స్నాక్స్ అందించడం జరుగుతుందన్నారు. తొర్రూరు ప్రాంతం రానున్న రోజుల్లో క్రీడలహబ్‌గా మారనుందని, మీనిస్టేడియం ఏర్పాటు కాబోతుందని, బాల్యంనుండే క్రీడలపట్ల ఆసక్తిపెంచుకొని క్రీడారంగంలో ఎదగాలని సూచించారు. అనంతరం క్రీడాకారులకు క్రీడాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పేర్ల యమున జంపన్న, నర్కుటి గజానందు, మాధవి అనిల్, పి.డి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కోచ్‌లు బిక్షపతి, భాస్కర్, మురళీకృష్ణ, మధు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలి

## రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే : ఎమ్మెల్యే



**ఏటూర్‌నాగారం, మే 31, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ సమావేశం మండల అధ్యక్షులు చిట మట రఘు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆమె అన్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో అ ధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన హామీల కోసం మొదటి క్యాబినేట్ సమావేశంలోనే హామీలు నెరవేర్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్రంలోకి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుల కోసం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. నిరుద్యోగులకు, దళిత గిరిజన, బడుగు, బలహీన బీసీ వర్గాలకు న్యాయం చేస్తామని తెలిపారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని తెలిపారు. పల్లె పల్లెకు ఇంటింటికి కాంగ్రెస్ నినాదాన్ని తీసుకెళ్లి పార్టీని గెలిపించుకోవాలని, నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల అధికార ప్రతినిది ముక్కెర లాలయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, ఉప సర్పంచ్ కర్ల అరుణ, వావిలాల చిన్న యల్లయ్య, చెన్నూరి బాలరాజు, కొండగొర్ల పోశాలు, జిల్లా మహిళా నాయకురాలు రాధిక మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి



**రాయపర్తి, మే 31, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ అల్తాఫ్, సన్నూర్ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ యూత్ నాయకులు బి.అశోక్ ఇటీవలే అనారోగ్యంతో హస్పిటల్‌లో చికిత్స చేయించుకోగా సీఎం సహాయ నిధి నుండి విడుదల అయిన (సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను) బాధితులకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్, రైతు బంధు అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్‌లు నలమాస సారయ్య, గోవర్ధన్ రెడ్డి, కోదాటి దయాకర్ రావు, గుడెల్లి శ్రీలత శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్, ముద్రబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు గ్రూపులు ఆరు వర్గాలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతి పక్షంగా కూడా సరిగాలేని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కొత్త జిల్లా అధ్యక్ష నియామకంతో ఒకరిపై ఒకరు పరస్పరం దాడి చేసుకుని ఇతర పార్టీల ముందు చులకన అవుతున్నారు. జిల్లా కాంగ్రెస్ పదవి ప్రమాణ స్వీకారంలో గ్రూపు తగాదాలు భగ్గుమన్నాయి. అసలే అధికారానికి దూరమై అల్లాడుతున్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ గ్రూపు తగాదాలతో జిల్లా తొలి సమావేశం ఆగమ్మ గోచరంగా మారింది. ఇటీవల కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షురాలిగా నియామకమైన ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా పరస్పరం దాడులు చేసుకోవడం నవ్వేటోళ్ల ముందు బోర్ల పడ్డట్టు అయ్యింది. వరంగల్ జిల్లాలో తాజాగా మూడు నియోజకవర్గాల నాయకులు ఎర్రబెల్లి స్వర్ణ, కొండా సురేఖ, దొంతి మాధవరెడ్డి మూడు గ్రూపులుగా కొనసాగుతున్నారు. వరంగల్ జిల్లా పరిధిలోని వర్ధన్న పేట, నర్సంపేట, వరంగల్ తూర్పు నాయకులు ముగ్గురు మూడు దిక్కులుగా సాగుతున్నారు. తాజాగా ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎమ్మెల్యే కొండా సురేఖ అనుచరుల మధ్య జరిగిన కుమ్ములాటతో సమావేశం గందరగోళంగా మారింది. బహిర్గతమైనా అంతర్గతం ఇంతకాలం అంతర్గతంగా సాగిన విభేదాలు రచ్చకెక్కడంతో ఇరు వర్గాల కార్యకర్తలు ఒకరిపై ఒకరు చెప్పులతో దాడులు చేసుకొని పరస్పరం పరుష పదజాలంతో దూషించుకున్నారు. ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో తోపులాట, కుమ్ములాట జరిగింది. ఇరువర్గాలని శాంతించేందుకు చేసిన ప్రయత్నం విఫలమైంది. ఈ సమయంలో గొడవకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించినా కార్యకర్తలను శాంతింపజేసేందుకు ప్రయత్నించినా వారి మాటను పెడచెవిన పెట్టి తన్నుకోవడం సీనియర్ నాయకులను కలవరానికి గురి చేసింది.

### భగ్గుమన్న వర్గ పోరు

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పీఠం కోసం కొండా సురేఖ, దొంతి మాధవ రెడ్డి వర్గాల మధ్య పోటీ సాగింది. ఈ కారణంగా చాలా కాలం నియామకం వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా వర్ధన్న పేట నుంచి ఎర్రబెల్లి స్వర్ణకు ప్రాతినిధ్యం కల్పిస్తూ ఆమెను నూతన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించారు. దీంతో కొండా, దొంతి వర్గాలు బహిరంగంగా వ్యతిరేకించినప్పటికీ, లోపల అసంతృప్తి వ్యక్తం చేస్తూ వచ్చారు. ప్రమాణస్వీకారంలో విభేదాలు జిల్లా అధ్యక్షురాలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి తమ నాయకులను ఆహ్వానించలేదని భావించిన ఇతర అనుచర వర్గం వాగ్వివాదానికి దిగారు. ఈ సందర్భంగా కులం పేరుతో దూషించినట్లు దీంతో ఇరువర్గాల మధ్య మాట పెరిగి ఘర్షణకు దారి తీసి తన్నుకున్నారు. ఇరువర్గాల నాయకుల షర్టు చినిగిపోవడం చెప్పులతో దాడులు చేసుకోవడం దీంతో సమావేశం కాస్త రచ్చ రచ్చగా సాగింది. ఇది ఇలా ఉండగా అసలే ఐక్యత లేక అంతంత మాత్రంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ తొలి సమావేశంలోనే తన్నుకోవడం పట్ల ఆ పార్టీ అభిమానులు అవమానంగా ఫీల్ అవుతున్నారు.



# దశాబ్ది ఉత్సవాలు పండుగ వాతావరణంలో జరుపు కోవాలి

## దశాబ్ది ఉత్సవాల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్



**హసన్ ప్రభాతవార్త మే 31:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ధశాబ్ది ఉత్సవాలు పండుగ వాతావరణంలో జదుపకోవాలని హసన్ పర్తి మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, అధికారులతో బుధవారం వర్ధన్న పేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకొని 10సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా కేసీఆర్ పిలుపు మేరకు తెలంగాణ. దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. 21రోజుల పాటు నియోజకవర్గ వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలనీ పార్టీ శ్రేణులకు సూచించారు. ఇప్పటి వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతీ గ్రామంలో ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సునీత ప్రసాద్, ఎంపీపీ సునీత, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ మంచూరి విజయ్, ఆత్మడైరెక్టర్ మీసం సురేందర్ రెడ్డి, 66వ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్, హన్మకొండ జిల్లా ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, చకిలం రాజేశ్వరరావు, పిట్టల కుమారస్వామి, వివిధ గ్రామాల ఆధికారులు తదితరులు పాల్గొన్నారు.




# గ్రామస్థులకు వంతెన వెంటనే నిర్మించాలి



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 31:**
ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ గ్రామంలో గత కొన్ని సంపత్సరాల నుండి గౌడ కులస్తులకు వ్యవసాయ దారులకు రాక పోకల్లో తీవ్ర ఇబ్బంది కలుగు తుందని గ్రామస్థులకు వంతెన నిర్మించాలని గ్రామనికి చెందిన తక్కల్లపల్లి స్వామిరావు ఆరోపిస్తున్నారు. గోపాల్పూర్ శివారులో ఉన్న ఎల్లమ్మ తల్లి గుడికి పోవడానికి కాలువ పైన వంతెన లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని చిన్న వర్షం పడితే రాకపోకలకు అంతరాయంతో పాటు ప్రమాధాలు పొంచి ఉన్నాయని అన్నారు వెంటనే పభుత్వ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని వంతెన నిర్మాణం చేసి ప్రజలను ఆదుకోవాలని కోరారు.

# దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం

## మండల, గ్రామాల ప్రజలు ప్రతినిధులు భాగస్వాములు కావాలి

## జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 31:**
మండల కేంద్రంలోనీ రైతు వేదికలో ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్, ఎంపీపీ మేకల స్వప్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశబ్ది ఉత్సవాలను వచ్చేనెల రెండు నుంచి 21రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా దశాబ్ద ఉత్సవాలు ప్రారభం అవుతున్నాయని ఈ ఉత్సవాలకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యంతో ఘనంగా నిర్యహించుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతీ గ్రామంలో ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసీల ఫోరవ అధ్యక్షులు కడారి రాజు, వైస్ ఎంపీపీ తంగడ నగేష్, రైతు వేదిక మండల కన్వీనర్ పొరెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీడీవో తూర్పాటి సునీత, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా బన్న ప్రభాకర్

**మామునూర్ ప్రభాతవార్త మే 31:**
భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా వరంగల్ జిల్లా వర్ధన్న పేట నియోజకవర్గం 43వ డివిజన్ నక్కల పెల్లి గ్రామానికి చెందిన బన్న ప్రభాకర్‌ను నియమించారు. బుదవారం హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష, ఎస్సి మోర్చా రాష్ట్ర ఇన్నార్జి కొల్లార్ పార్లమెంటు సభ్యులు మునిస్వామి, ఎస్సీ మొర్చా రాష్ట్ర ప్రబారి గొంగిడి మనోహర్ రెడ్డిల చేతులు మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ కు సహకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిమజేశారు పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా నా వంతు కృషి చేస్తానని ఈ పందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి, ఎస్సి మోస్చ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ చిలుక విజయరావ్, ఎస్సీ మోర్చ వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్లబెల్లి, సుదర్శన్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు జన్ను మధు తదితరులు ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు.



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నన్నపునేని దంపతులు



**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్**
కలియుగ దైవం అందరి ఆపద్బాంధవుడైనా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని బుధవారం ప్రాత: కాలమున ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు ఆ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో తెలంగాణా రాష్ట్రం,వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధిలో మరింత ముందుకెళ్లాలని,ప్రజలంతా ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వేడుకున్నట్టు వారు తెలిపారు.

# జీడబ్ల్యూఎంసి పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలించిన కమీషనర్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ కమీషనర్ రిజ్వానా బాషా షేక్ బుదవారం ఉదయం వరంగల్ హన్మకొండ జంట నగరంలోని జీడబ్ల్యూఎంసి పరిధిలో ఉన్న పార్కులు, నర్సరీలు, పబ్లిక్ గార్డెన్‌లోని మొక్కలు, పారిశుద్ధ్య ఉపస్థితిని పరిశీలించారు. అలాగే హంటర్ రోడ్డు ప్రాంతంలో టిఎస్ బిపాస్ క్రింద ఇంటి నిర్మాణం మంజూరి కొరకు స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బొందివాగు నాల, రంగంపేట వద్ద భద్రకాళి నాలా పూడిక తీతను పరిశీలించి వరద నీరు నిల్వ ఉండకుండా సులువుగా ఉండేలా పూడిక తీత జరగాలని అన్నారు. గ్రేటర్ పరిధిలోని 33 ప్రధాన నాలాల పూడిక తీత వర్షాకాలం ప్రారంభానికి ముందు ఎట్టి పరిస్థితిల్లోనే పూర్తి కావాలని ఆదేశించారు. పోతన సెకండరీ ట్రాన్స్ ఫర్ స్టేషన్‌ను పరిశీలించిన కమీషనర్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ యొక్క వివరాలు తెలుసుకొని విరివిగా మొక్కలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్‌యాదవ్, సిటీ ప్లానర్ వెంకన్న, సీఎం హెచ్‌వో రాజేష్, సిహెచ్‌వో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏసిపిని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ దళిత హక్కుల నాయకులు



**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్**
ఇటీవల నూతనంగా ఎన్నికైన తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్, ప్రదాన కార్యదర్శి జన్ను రవితో కలిసి వరంగల్ మట్టెవాడ ఏసిపి కార్యాలయంలో ఏసిపి బోనాల కిషన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దళితులపై జరుగుతున్న దాడులను దళితులపై చూపుతున్న వివక్షతను అరికట్టాలని ఎస్సి అండ్ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు అయితే వెంటనే కేసులు నమోదు చేసి వారిని జైలుకు పంపాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐ ముష్క శ్రీనివాస్, వరంగల్ మండల అధ్యక్షులు దేవరాజ్, ప్రధాన కార్యదర్శి జన్ను శంకర్, మండల ప్రధాన కార్యదర్శి రాచెర్ల రాజేందర్, రత్న రమేష్, జన్ను హరిబాబు పాల్గొన్నారు.

# సేవా గుణానికి మారుపేరు గందే కల్పన నవీన్

## శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ సిబ్బందిచీ

**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్**
గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్ కార్పొరేటర్ ఆర్యవైశ్య ముద్దుబిడ్డ గందె కల్పన నవీన్ దంపతుల 21వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం డివిజన్‌లోని మున్సిపల్ సిబ్బందికి వేసవిలో ఆరోగ్యానికి మేలు చేసి ఇమ్యూనిటి పవర్‌ను పెంచే ఓఆర్ఎస్ డబ్బాలను అందించడమే కాకుండా అహర్నిశలు ప్రజలకు ఇటు సమాజానికి నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వారిని ఆత్మీయంగా సన్మానించి సేవా గుణాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది కార్పొరేటర్ గందె కల్పన నవీన్ దంపతులతో కేక్ కట్ చేయించి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు భాగల్ కళ్యాణ్, తాటికొండ రాము, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి, మున్సిపల్ జవాన్ శ్రీనివాస్, బల్దియా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# కొండాపూర్‌లో స్టోన్‌క్రషర్ ఏర్పాటు..!

- పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ

**చిల్పూర్, మే31 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలంలోని కొండాపూర్‌లో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఆధ్వర్యంలో స్టోన్ క్రషర్ ఏర్పాటుపట్ల కట్టస్టోన్స్, గ్రామ రైతులు, ప్రజల మధ్య అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు మాట్లాడుతూ గుట్టచుట్టూ భూమిని నమ్ముకుని తరతరాలుగా కష్టం చేసుకుని బతుకుతున్నామని, సర్వే నంబర్ 256లోని 12.5ఎకరాలలో స్టోన్‌క్రషర్ ఏర్పాటు మొదలు పెడుతుండగా తామంతా పాడి పశువులను నమ్ముకుని బతుకుతున్నామని, స్టోన్ బ్లాస్టింగ్ చేసినప్పుడు అవి బెదిరిపోవడం కాని బయపడడం కాని చేస్తుంటాయన్నారు. అలాగే బ్లాస్టింగ్ చేయడానికి వాడే రసాయనాలు 200మీటర్లలో ఉన్నటువంటి చెరువులో కలుషితమై నీరు చెడిపోవడం వల్ల పశువులు తాగి అనారోగ్యానికి గురవుతాయని వారు తెలిపారు. కొండాపూర్ గ్రామం నుంచి బ్లాస్టింగ్‌వరకు ఒక కిలోమీటరు దూరం ఉందని, ఆ బాట రైతుల భూమి అని, ప్రభుత్వ భూమి కాదన్నారు. ఆ భూమి 12ఫీట్ల వెడల్పుతో



మాత్రమే ఉందని, స్టోన్ క్రషర్ వారు వాడే టిప్పర్లుగాని లారీలుగాని తాము బావులకాడికి వెళ్లేందుకు పిండిబస్తాలతో వస్తే ఎదురుపడినప్పుడు ఎలా వెళ్లాలని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తు వారి అభిప్రాయాలను వ్యక్తంచేశారు.

**- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడుచుకుంటాం..: ఎంఎస్‌స్టోన్ క్రషర్ యజమాని కట్ట మనోజ్‌రెడ్డి**

తాము రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడుచుకుంటామని, తాము వాడేటువంటి ప్రతీ ఒక్కటి అప్‌డేట్ అయినటువంటి వన్నారు. వాడే రసాయనాలు విషపూరితమైనవి కావని, క్వారీ పెట్టడం వల్ల మాకు ఉన్నటువంటి ఆదాయంలో రెండుశాతం గ్రామానికి, ప్రతీ సంవత్సరం 40వేల రూపాయల వరకు ప్రభుత్వ పాఠశాలకు, అలాగే కొండాపూర్ గ్రామం నుంచి 45మందిని నిరుద్యోగులకు తీసకుంటామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులు చెప్పే విధంగానే నడుచుకుంటామని, బ్లాస్టింగ్ కూడా తక్కువ పొల్యూషన్‌తో నడుస్తుందన్నారు. వారి వాహనాలు బీఎ సిక్స్‌తో కలిగి ఉన్నటువంటి వాహనాలు చిన్న మినీ ట్రాక్టర్ విదేశాల నుంచి తెప్పించడం జరుగుతుందన్నారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా 30శాతం చెట్లను నాటించడం జరుగుతుందని, క్రషర్ వాహనాలు సాయంత్రం 6.30 తరువాతనే అనుమతి ఉంటుందన్నారు. రైతులు నేరుగా బావుల వద్దకు, ఇంటికి పోయే సమయంలో ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. రైతులకు ప్రతీ సంవత్సరం హెల్త్‌క్యాంపు చేయించడం జరుగుతుందన్నారు.

అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ మాట్లాడుతూ తిరిగి రైతులు, ప్రజా అభిప్రాయసేకరణను మళ్లీ ఒకరోజు ఫైనల్ చేస్తామని ఆయన వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌడ రజిత రవీందర్, ఎంపీటీసీ ఎల్లన్న, ఐలమ్మ, కాలుష్య నివారణ అధికారి సునీత, మండల రెవెన్యూ ఆఫీసర్ విమల, గాలి ప్రవీణ్, గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# చేపల మార్కెట్ పనులకు అడ్డుపడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, మే31 ప్రభాతవార్త :** డివిజన్‌కేంద్రంలోని పల్లగుట్ట క్రాస్‌రోడ్డు వద్ద చేపట్టిన చేపల మార్కెట్ నిర్మాణ పనులకు అడ్డపడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మునిగెల వెంకటేశ్వర్లు అధికారులను కోరారు. బుధవారం సంఘం తరుపున స్థానిక ఏసీపీ, తహసీల్దార్‌లకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మత్స్య పారిశ్రామిక సహకారసంఘం కొరకు చేపల మార్కెట్ నిర్మాణానికి గతంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వే నంబర్ 271లో గల ఐదుగుంటల భూమిని కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. 2022, సెప్టెంబరు 5న మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా చేపల మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఆ భూమిలో నిర్మాణ పనులను చేపడుతున్న క్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రానికి చెందిన చింత జాకోబ్ అనే వ్యక్తి భూమి తనదని గొడవచేస్తూ చేపల మార్కెట్ నిర్మాణ పనులకు అడ్డుపడుతూ బుధవారం ఆ భూమిలోని జనుమును కోస్తున్నట్లు తెలిపారు. ఈ విషయం తెలిసి తమ కులపెద్దమనుషులు జాకోబ్‌కు నచ్చచెప్పడానికి ఆ భూమి వద్దకు వెళ్లితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోమని పెద్దమనుషులను బెదిరిస్తున్నాడని పేర్కొన్నారు. కావున అతనిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం ఇచ్చామని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నీల రాజు, కార్యదర్శి గోనెల అనిల్‌కుమార్, డైరెక్టర్లు నీల వెంకటాద్రి, మునిగెల రమేష్, గోనెల కిష్టయ్య, పొన్నం నాగరాజు, గోనెల రాజయ్య, కుంభం లక్ష్మి, ఉపసర్పంచ్ నీల ఐలయ్య, కులపెద్దలు, గోనెల ఎల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**- చర్యలు తీసుకుంటాం..: తహసీల్దార్**

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 271సర్వే నంబర్‌లో గల ఐదుగుంటల భూమిని మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి చేపల మార్కెట్ నిర్మాణానికి కేటాయించడం వాస్తవమే. మార్కెట్ నిర్మాణ పనులకు గతంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శంకుస్థాపన చేయడం జరిగింది. ఆ భూమిని ఇతరులు దురాక్రమణకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని స్థానిక తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ వివరణ ఇచ్చారు. అదే సర్వే నెంబర్‌లోగల ఈ ఐదు గుంటల భూమి మినహా మిగిలిన ప్రభుత్వ భూమిని తాము తప్పకుండా తిరిగి స్వాధీన పరుచుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

## దశాబ్ది ఉత్సవాలకు రైతు వేదిక సిద్ధం

**జనగామ, మే31 ప్రభాతవార్త :** దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు రైతువేదిక వద్ద పరిశుభ్రత చర్యలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రఘురామకృష్ణ తెలిపారు. బచ్చన్నపేట మండలకేంద్రంలోని రైతువేదిక వద్దనిర్వహిస్తున్న పారిశుధ్య పనులను మండలపరిషత్ అభివృద్ధి అధికారి రఘురామకృష్ణ బుధవారం పరిశీలించారు. జూన్ రెండవ తేదీనుంచి మండలకేంద్రంలో నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా రైతు వేదికను సిద్ధం చేస్తున్నట్లు తెలపారు. కార్యక్రమంలో సీనియర్ పంచాయతీ కార్యదర్శి తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహస్వామి జయంతి విజయవంతం చేయాలి

**జఫర్‌గడ్, మే31 ప్రభాతవార్త :** జఫర్‌గడ్ మండలకేంద్రంలోని పడమరకొండపై వెలిసిన వేల్పుగొండ లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది. భక్తులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని లక్ష్మీ నరసింహస్వామి అర్చకులు పొడిచేటి వెంకన్నచార్యులు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రోజున మండలకేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి గుట్టపైన 12గంటలకు జయంతి ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా నాల్గవ తేదీన ఆదివారం గుట్ట సన్నిధిలో గల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని గుట్టకింద సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామి వారి కృపను పొందాలని తెలిపారు.



# జనగామ వార్త

## రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై కలెక్టర్ సమీక్ష



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై నియమించిన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు, వసతుల కల్పనకోసం కోసిన వివరాల గురించి బుధవారం జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకల నిర్వహణకు సంబంధించి జూన్ 2నుంచి 22వరకు 21రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయడం కోసం జిల్లా, మండల, గ్రామస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి ఇపనపటికే వారికి కేటాయించిన పనుల పురోగతి పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోజు జరిగే కార్యక్రమాలను వీడియో, ఫోటోలను డాక్యుమెంటరీ రూపంలో పంపించాలన్నారు. సుదీర్ఘంగా నిర్వహించిన ఈ సమీక్ష సమావేశంలో ప్రతీ అంశంపై సంబంధిత అధికారులతో క్షుణ్ణంగా మాట్లాడుతూ తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. అదేవిధంగా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈసందర్భంగా హెచ్చరించారు. రాష్ట్రస్థాయిలో దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో జిల్లాను మొదటిస్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమీక్ష సమావేశంలో ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, జడ్పీ సీఈవో వసంత, డీపీవో రంగాచారి, సీపీఓ ఇస్మాయిల్, డీఏవో వినోద్‌కుమార్, దశాబ్ది ఉత్సవాల జిల్లా, మండల, గ్రామస్థాయి ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, మే31 ప్రభాతవార్త :** జూన్ 2నుంచి 21వరకు నిర్వహించే తెలంగాణ రైతు అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని రైతు వేదికలో ఆర్డీవో కృష్ణవేణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో ఇరిగేషన్‌లో నియోజకవర్గంలో ఆరు రిజర్వాయర్‌లు ఉన్నాయని, విద్యాలయాలు అధికంగా ఉండడంతో ఎడ్యుకేషన్ హబ్‌గా పేరుపొందిందన్నారు. పల్లెప్రగతిలో భాగంగా నియోజకవర్గానికి ఎక్కువగా అవార్డులు వచ్చాయని పేర్కొన్నారు. జూన్ 2నుంచి 21వరకు నిర్వహించే రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, రజని, విద్యుత్‌శాఖ డీఈఈ హుస్సేన్‌నాయక్, ఏడీఈ సత్యనారాయణ, ఎస్ఐ శ్రావణ్‌కుమార్, ఏవో చంద్రన్‌కుమార్, ఆర్ఐ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# వాసవి పురస్కార్-2023 అవార్డుల ప్రధానం

జనగామ టౌన్, మే31 ప్రభాతవార్త : వాసవిక్లబ్ గాలక్సీ, వాసవి వనిత క్లబ్ గాలక్సీ జనగామ సంయుక్త ఆధ్వర్యంలో పదవ తరగతి ఫలితాలలో 9జీపీఏ, ఇంటర్మీడియట్‌లో 90శాతం మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వాసవి పురస్కార్-2023 అవార్డు ప్రధాన కార్యక్రమాన్ని బుధవారం కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ డీఈవో కె.రాము, వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ట్రస్టు అధ్యక్షుడు పజ్జూరి గోపయ్య పాల్గొని 22మంది విద్యార్థులకు వాసవి అవార్డులను ప్రధానం చేశారు. అనంతరం డీఈవో కె.రాము మాట్లాడుతూ చదువంటే కేవలం మార్కులే కాదని సమగ్ర మూర్తిమత్వ వికాసమే చదువుయొక్క పరమార్థం అన్నారు. పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకం అని విద్యార్థులు ఒక ఉన్నత లక్ష్యం ఏర్పర్చుకుని అలక్ష్య సాధనకు చక్కటి ప్రణాళిక ఏర్పాటు చేసుకుని ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకొని భారతదేశం గర్వించదగ్గ మంచి పౌరులుగా ఎదగాలని ఆయన ఆశీర్వదించారు. అనంతరం పజ్జూరి గోపయ్య మాట్లాడుతూ వైశ్యులు అంటే కేవలం వ్యాపార రంగంలోనే కాదని అన్ని రంగాలలో కూడా రాణించగలరు అని, బాగా చదివి నిరూపించాలని కోరారు. కార్యక్రమంలో జనగామ జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్లు తోట రాజు, నర్సింహారావు, వాసవిక్లబ్ గాలక్సీ జనగామ అధ్యక్షులు ఐత శ్రీకాంత్, కార్యదర్శి తొడుపునూరి ప్రసాద్, కోశాధికారి బుస్స పాండు, వాసవి వనిత క్లబ్ గాలక్సీ జనగామ అధ్యక్షులు తొడుపునూరి కవిత, కార్యదర్శి కలకుంట్ల అన్నపూర్ణ, కోశాధికారి వంగపల్లి వనిత, ప్రాజెక్టు చైర్మన్ కళావతి, కాసాల సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. చదువులో రాణించిన విద్యార్థులకు అవార్డులు అందచేసిన క్లబ్‌లను జిల్లా 105గవర్నర్ మానేపల్లి రామారావు, రీజియన్ చైర్మన్ మహంకాళి ఉమా మహేశ్వర్, జోన్‌చైర్మన్ గందె వేణు అభినందించారు.



# త్రిపుర ప్రజానీకం పై బిజెపి ఆర్ఎస్ఎస్ దమనకాండను ఖండించండి




నర్సంపేట, మే 31, ప్రభాతవార్త గత కొద్ది నెలల క్రితం త్రిపుర రాష్ట్రంలో రెండవసారి బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ త్రిపురలో అఖిల భారత కిసాన్ సభ కార్యకర్తలపై ప్రజా సంఘాల నాయకులపై వామపక్ష కార్యకర్తలపై భౌతిక దాడులకు నిరసనగా బుధవారం తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో త్రిపురలో జరిగినటువంటి దృశ్యాలను ఈ ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా ప్రజలకి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు మాట్లాడుతూ రెండవసారి త్రిపుర ప్రజానీకంపై తీవ్ర భౌతిక దాడులు చేస్తూ దౌర్జన్యకాండ కొనసాగుతున్నదని ప్రజల ఆస్తులకు భద్రత లేదని అన్నారు. గుండాల దాడులలో 5గురు కార్యకర్తలను హత్య చేయడమే కాకుండా 1000 ఎకరాలలో రబ్బర్ తోటలు, 500 ఎకరాలలో కూరగాయాల తోటలను నిప్పు పెట్టి ధ్వంసం చేసారని చేపల చెరువులు, కోళ్ల ఫారాలు, దుకాణాలు ధ్వంసం చేసారని వ్యక్తిగత ఆస్తులపై దాడులు చేస్తున్నారని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలకు కాలరసుందని అప్రకటిత నియంతృత్వం కొనసాగుతుందని ఇట్టి దాడులను నిరసిస్తూ త్రిపుర ప్రజానీకానికి మనోధైర్యం కల్పించడానికి వెళ్లిన వామపక్ష పార్టీల పార్లమెంటరీ బృందానికి కనీస రక్షణ కల్పించకపోవడంతో ఆర్ఎస్ఎస్ బిజెపి గుండాలు దాడులకు పాల్పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, జిల్లా నాయకులు, కోడెం రమేష్, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఎస్కె అన్వర్, లింగాల మల్లయ్య, కొంగరి నర్సింహ స్వామి, అక్కపెల్లి సధాకర్, బేంబెలి మాలహల్ రావు, రాజులపాటి సూర్యం, ప్రజా సంఘాల కందికొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి టీచర్స్, హెల్పర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రికి వినతి



నర్సంపేట, మే 31, ప్రభాతవార్త అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్‌కు ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ బుధవారం వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు తన్నీరు హరీష్‌రావును కలిసి వినతిపత్రం అందించారు. తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లా భారతి నేతృత్వంలో గౌరవ ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీష్‌రావును హన్మకొండ పశ్చిమ శాసన సభ్యులు వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చి సమస్యలపై చర్చించారు. మంత్రిని కలిసిన వారిలో బిఆర్‌టియు నాయకులు పాలడుగుల రమేష్, అంగన్‌వాడి యూనియన్ హన్మకొండ డివిజన్ అధ్యక్షులు రమతార, ప్రధాన కార్యదర్శి శ్యామల తదితరులు ఉన్నారు.

## కుటుంబాలను కాల్చే పొగాకు కు బానిస కావద్దు

మల్యాల, ప్రభాత వార్త: కుటుంబాలను బుగ్గి పాలు చేసే పొగాకు ఉత్పత్తుల వాడకం నిలిపివేసి, సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవితాలకు బాటలు వేయాలని మల్యాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మౌనిక అన్నారు. బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోగులకు పొగాకు వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. సిగరేట్ కాలిస్తే అది మన జీవితాన్ని కుటుంబాన్ని సర్వనాశనం చేసి కాల్చుతుందని, ధూమపానం ఆరోగ్యానికి హానికరమని, ప్రతి ఒక్కరు ధూమపానానికి బానిసలు కాకుండా ఆరోగ్యంగా జీవించేందుకు పాటుపాడాలన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వచ్చిన రోగులతో కలిసి వైద్య సిబ్బంది ధూమపాన, పొగాకు కు వ్యతిరేకంగా సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మౌనికతో పాటు పిహెచ్ఈఎన్ నాగ లక్ష్మి, డిపిఎం దేవ్ సింగ్ తో పాటు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## దప్పిక తీర్చుకునేందుకు వచ్చి కెనాల్ లో పడి గాయపడ్డ జింక

మల్యాల, ప్రభాత వార్త: మల్యాల మండలం మానాల అటవీ ప్రాంతంలో ఓ వన్యప్రాణి దప్పిక తీర్చుకునేందుకు రాగా దాని వెంట వేట కుక్కలు వెంట పడి తరమడంతో గాయపడిన సంఘటన ఇది. స్థానికుల ద్వారా తెలిపిన సమాచారం మేరకు బుధవారం ఉదయం మానాల కాకతీయ కాలువలో చుక్కల జింక గాయపడి ఉన్న దాన్ని చూసి స్థానికులు అటవీ శాఖ అధికారులకు తెలిపారు.

పాలకుర్తి వార్త

## స్నేహితుని కుటుంబానికి చేయూత



చెన్నారావుపేట, మే 31, ప్రభాతవార్త ఇటీవల మరణించిన తన చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి బాల్యమిత్రులు అండగా నిలిచారు. చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన నామోజు కేదారిచారి పది రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న తన పదో తరగతి 1987- 88 ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల బ్యాచ్ విద్యార్థులు తమ బాల్యమిత్రుని కుటుంబాన్ని పరామర్శించి 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ చిన్నప్పుడు తనతో కలిసి చదువుకున్న మిత్రున్ని కోల్పోవడం బాధాకరమని స్నేహితుని కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి



చెన్నారావుపేట, మే 31, ప్రభాతవార్త మండల కేంద్రంలో కంది వీరారెడ్డి(కెవిఆర్ కాంప్లెక్స్)లో ఏర్పాటు చేసిన బావర్చి బిర్యానీ సెంటర్‌ను చెన్నారావుపేట ఎస్ఐ తోట మహేందర్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, కెవిఆర్ కంప్లెక్స్ ఓనర్స్ కంది వెంకటరెడ్డి బిఆర్ఎస్ మండల నాయకులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో ముందడుగు వేస్తూ ఆర్థికంగా ఎదగాలన్నారు. వ్యాపారంలో వినియోగదారుల మన్ననలు పొందుతూ మంచి పేరు సంపాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మంద యాకయ్య, జున్నుతుల శ్రీధర్‌రెడ్డి, బండి ఉపేందర్, గొడిశాల సురేందర్, కుసుమ నరేందర్, బండి హరీష్, ననుమాస సాయి, వాకిటి విక్రం, ఇలసరపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు మృతిచెందడం బాధాకరం

### -కుటుంబ సభ్యులను పరామర్శించిన

### కాంగ్రెస్‌నేత బెల్లయ్యనాయక్

*మహబూబాబాద్ రూరల్, మే31, (ప్రభాతవార్త)*



ఇటీవల మెదటిడోస్ ఇంజక్షన్ వేయడంతో మండలంలోని మాధాపురం గ్రామ శివారు తూర్పుతండాకు చెందిన 45రోజుల బాలుడు మృతిచెందడం బాధాకరం అని ఆదివాసి కాంగ్రెస్‌పార్టీ జాతీయ వైస్‌చైర్మన్, రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి తేజావత్ బెల్లయ్యనాయక్ పేర్కొన్నారు. బుధవారం తండాకు వెళ్లి మృతిచెందిన బాలుని తల్లిదండ్రులను ఓదార్చారు. ఆయన వెంట మాజి జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్టిసెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు యుగంధర్‌రెడ్డి, శివ, వినోద్, సోమాజినాయక్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజి జెడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నేతలు

*మహబూబాబాద్, మే31, (ప్రభాతవార్త)*



ఇటీవల రోడ్డుప్రమాధంలో మృతిచెందిన మాజి జెడ్పిటిసి వేం పురుషోత్తంరెడ్డి కుటుంబ సభ్యులను ఆయన సోదరుడు, మాజి ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డిని బుధవారం హన్మకొండలోని హంటర్‌రోడ్డులో వారి ఇంటికి వెళ్లి మహబూబాబాద్ టిడిపి నాయకులు బండి పుల్లయ్య, ఎండి ఇమామ్, చెన్నూరు రఘుబాబు, మానుకోట పార్లమెంట్ కార్యదర్శి ప్రేమ్‌చంద్‌వ్యాస్, హరిదాస్యం సురేష్‌లు పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పురుషోత్తంరెడ్డి రోడ్డు ప్రమాధంలో మృతిచెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృదుస్వభావి అని, కేసముద్రం జెడ్పిటిసిగా పేద ప్రజలకు అనేక సేవలు చేశారన్నారు. నియోజకవర్గంలో మంచిపేరున్న పురుషోత్తంరెడ్డి మరణం తీరనిలోటన్నారు.

## ప్రజలకు అతి చేరువలో మారుతి సుజికి సేవలు

### -మణుగూరులో మారుతి షోరూం ప్రారంభించిన

### ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా

*మణుగూరు, (ప్రభాతవార్త), మే 31:*

ప్రజల అవసరాలకు అనుగుణంగా తమ వాహన శ్రేణి అభివృద్ధి చేసుకుంటూ నాణ్యమైన సేవలు అందిస్తున్న సంస్థ నూతనంగా స్థానిక ప్రజలకు అతిచేరువలో మారుతిసుజికి సేవలు అందజేసేందుకు కొత్తగా షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సంతోష్ మారుతి షోరూం ప్రారంభించి మాట్లాడారు. మణుగూరులో నూతన షోరూం ప్రారంభించడం సంతోషంగా ఉందని స్థానిక ప్రజలకు వాహన సేవలు అందించడంతోపాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ కల్పనకు కూడా షోరూం దోహదపడుతుందన్నారు. అనంతరం సంతోష్ మారుతి మేనేజింగ్ డైరెక్టర్ చుక్కపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ మణుగూరు ప్రజలకు మారుతి సేవలు అందించేందుకు రావడం చాలా ఆనందంగా

# కాట సరే మరి లోడు సంగతేంటి ?

## రోజులు గడుస్తున్నా కదలని బస్తాలు

- నిద్రావస్థలో వ్యవసాయ శాఖ
- కల్లాల్లోనే మగ్గుతున్న మొక్కజొన్న బస్తాలు
- లారీలు అందుబాటులో లేవని చేతులెత్తేసిన పరపతి సంఘాలు,వ్యవసాయశాఖ
- రైతే లారీ తెచ్చుకోవాలంటూ హుకూం
- ప్రభుత్వ సొమ్ము ఆగమాగం



*చింతకాని, మే 31, (ప్రభాతవార్త) :*

దేవుడు కరుణించిన పూజారి కరుణించలేదట అన్న సామెతకు తీసిపోదు నేడు రైతన్నల పరిస్థితి. వ్యవసాయం చేసి పంట పండించడం ఒక ఎత్తు అయితే అది అమ్ముకోవడం రైతులకు కత్తి మీద సాముల మారింది. అకాల వర్షాలతో నష్ట పోయిన రైతులకి కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే పంట ఉత్పత్తులు కొనుగోలు చేయడం రైతుకు కొంత ఉపశమనమే అయిన చివరకు మొక్కజొన్న రైతుకు వ్యధే మిగులుతుంది.... అనడంలో సందేహం లేదనిపిస్తుంది. రైతు పక్షపాత ప్రభుత్వం అని చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వానికి క్షేత్రస్థాయి అధికారుల తీరు వల్ల తల వంపులు తప్పడం లేదు. రైతులకు ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకూ ప్రభుత్వమే కొను గోలు చేస్తుందని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కొనుగోలు చేసింది. కానీ కాటా వేసిన బస్తాల ను తరలించడంలో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారు.



చింతకాని బోనకల్ మండలాలలో వేల బస్తాలు కాటా వేసి నెల కొద్ది కల్లాల్లోనే నిల్వ ఉండటంతో రైతులు బస్తాల దగ్గర పడిగాపులు గాయల్సి న పరిస్థితి నెలకొంది. సొసైటీలు వ్యవసాయ అధికారుల తీరుతో రైతన్నకు ఇబ్బందులు తప్పడం లేదు. కాటా వేసిన బస్తాలు భద్రపరచడం రైతుకు పెను సవాలుగా మారింది. ఒక పక్క ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న తరుణంలో మరలా పంటలు వేసుకునే రైతన్నకు అకాల వర్షాలు మరో పక్క పశువులతో బస్తాలకు ముప్పు ఉండటంతో వాటిని కాపాడుకునే క్రమంలో అష్టకష్టాలు పడుతున్నామని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేశాక దాని బాధ్యత ప్రభుత్వ అధికారులదే అవుతుంది. కనీసం టర్పలిన్ పట్టాలు అందించినా వాటిపై కప్పి బస్తాలను జాగ్రత్తగా భద్రపరిచే అవకాశం ఉండేది. కానీ కాటా వేశాం మా పని ఐపోయింది... అన్నట్లు వ్యవసాయ అధికారులు, సొసైటీ అధికారులు వ్యవహరిస్తున్న తీరు రైతులకు తలనొప్పిగా మారింది. మార్క్ఫెడ్ కేంద్రాల్లోకి ఒకటో, రెండో లారీలు వస్తే వాటిలో సొసైటీ డైరెక్టర్లు తనకు అనుకూలంగా ఉన్న వారి బస్తాలు లోడ్ చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. అదేంటి అని అడిగితే సొంతంగా లారీలు తెచ్చుకోండి. లేకపోతే మేము లారీలను ఉండాల్సి వదేనని సమాధానాలు చెప్పన్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పంపించి పలువురు రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## వినియోగదారుల నడ్డి విరుస్తున్న గ్యాస్ ఏజెన్సీ

*అశ్వాపురం,మే31,(ప్రభాతవార్త).*




ఇంట్లో వాడుకునే ఒక్కో గ్యాస్ సిలిండర్‌పై 58 రూపాయలు అదనంగా బాదుతూ వినియోగదారుల నడ్డి విరుస్తుంది మండలంలోని అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ. మండలంలో అధికారికంగా రెండు హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీలున్నాయి. ఒకటి బారజల కర్మాగార ఉద్యోగులు నివాసముండే గౌతమీనగర్ మరొకటి మంచికంటినగర్‌లో అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ. గౌతమీనగర్‌లోని గ్యాస్ ఏజెన్సీ ఒక్కో గ్యాస్ సిలిండర్‌ను 1142రూపాయలకు విక్రయిస్తుండగా, అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ వినియోగదారులపై అదనపు భారం మోపుతుంది. హిందుస్తాన్ పెట్రోలియం సంస్థ ఒక్కో సిలిండర్ విక్రయించినందుకు జీఎస్టీతో కలుపుకొని 67రూపాయలు కమీషన్ డీలర్‌కు చెల్లిస్తుంది. పదికిలోమీటర్లలోపు సిలిండర్ డోర్ డెలివరిచేసినా 1142రూపాయలు మాత్రమే తీసుకోవాలి. దూర ం చేరవేస్తున్నామనే నెపంతో అశ్వాపురం తప్ప ఎక్కడికి చేరవేసినా 1200రూపాయలు వసూలు చేస్తున్నారు. వినియోగదారులకు వాస్తవధర తెలియకపోవడం, ఎవరికి వారు మాది ఒక్క సిలిండరేదా అనుకోవడంతో ఏజెన్సీ ఆడిందే ఆట, పాడిందే పాటగా ధర కొనసాగుతుంది.

**గ్యాస్ వాడకంపై తనిఖీ జాబితా పేరుతో మరోబాదుడు :** పెట్రోలియం మంత్రిత్వశాఖ ఉత్తర్వుల ప్రకారం రెండు సంవత్సరాలకొకసారి ప్రతి వినియోగదారుడి ఇంట్లోవున్న గ్యాస్ సిలిండర్, పైప్‌లైన్ మరియు స్టౌను తనిఖీచేసి, వాటి వాడకంపట్ల వినియోగదారులకు అవగాహన కల్పించాక తనిఖీచేసే సంస్థలకు హెచ్‌పి జనరేట్‌చేసిన సొమ్మును వినియోగదారుడు భరించాల్సి వుంటుంది. గౌతమీనగర్‌లోని డీలర్ వారి పరిధిలోని 1000కనెక్షన్లను ఉచితంగా తనిఖీలుచేసి చేయగా, అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ డీలర్ కొత్తగూడెంలోని ఫ్లోరెన్స్ ఎల్‌పిజి మాండటరీ సంస్థకు తనిఖీ బాధ్యతలు అప్పగించగా వారు ప్రతి ఇంటికివెళ్ళి ఎలాంటి తనిఖీలు చేపట్టకుండానే, అవగాహన కల్పించకుండానే గ్యాస్ పుస్తకం తెప్పించుకొని ఫారంలోవున్న సూచనలు, జాగ్రత్తలు పైనుండి కిందిదాకా రైట్ టిక్‌పెట్టి ఒక్కో కనెక్షన్ నుండి 236రూపాయలు వసూలు చేశారు.

**అశోక్, జిల్లా హెచ్‌పిసిఎల్ సేల్స్ మేనేజర్ :** గ్యాస్ సిలిండర్ అధికధరలకు విక్రయించడం, గ్యాస్ తనిఖీ జాబితా మాండటరీ విషయాన్ని వార్త హెచ్‌పిసిఎల్ జిల్లా సేల్స్ మేనేజర్‌కు తెలియజేయగా 10కిలోమీటర్లలోపు గ్యాస్ ఉచిత డోర్‌డెలివరి చేయాలని, దూరమైతే నామమాత్రపు ఖర్చులు తీసుకోవాలని, మాండటరీ విషయంలో ప్రతి ఇంట్లోని గ్యాస్ కనెక్షన్ తప్పనిసరిగా తనిఖీ చేయాలని, వినియోగదారులకు గ్యాస్ వినియోగంపట్ల అవగాహన కల్పించాలని, గ్యాస్ తనిఖీ మాండటరీని ఇకనుండి 5సంవత్సరాలకొకసారి చేశారని, అధికరేట్లు వసూలుచేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

మహబూబాబాద్, మే31, (ప్రభాతవార్త)

జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలో ఆయన మాట్లాడుతూ.. జూన్ 1న సాయంత్రం మున్సిపాలిటి జంక్షన్లు, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మామిడితోరణాలతో అలంకరించాలన్నారు. 2న కలెక్టరేట్‌లోని ఐడిఓసిలో వేడుకలు నిర్వహించాలని, జిల్లా, మండలస్థాయి అధికారులు సమన్వయంతో ప్రణాళికబద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించాల న్నారు. 3న రైతుదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని 82రైతువేదికలను శుభ్రపరిచి తోరణాలతో అలంకరించాలన్నారు. 4న జాతీయ గీతాలాపనతో సభ ప్రారంభమవుతుందని, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిని రైతులకు తెలుపాలన్నారు. రైతుభీమా పొందిన రైతులతో మాట్లాడించా లన్నారు. సురక్ష దినోత్సవం సందర్భంగా పోలీస్‌శాఖలో వస్తున్న మార్పులు, సంస్కరణలు ప్రజలకు సభల ద్వారా, కరపత్రాల ద్వారా వివరిస్తామని చెప్పారు. 5న తెలంగాణ విద్యుత్ విజయోత్సవం నియోజకవర్గస్థాయిలో



జరుగుతుందని ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. 6న తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం ఉంటుందని, 7న సాగునీటి దినోత్సవం నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో భారీ ఎత్తున చేపట్టను న్నట్లు తెలిపారు. 8న ఊరూరా చెరువుల పండగను నిర్వహిస్తామని, చెరువుల వద్ద బోనాలు, బతుకమ్మలు, మత్స్యకారుల వలలతో ఊరేగింపు చేపట్టి ప్రగతిని వివరిస్తామన్నారు. 9న తెలంగాణ సంక్షేమ సంబరాలు, 10న తెలంగాణ సువరిపాలన దినోత్స వాన్ని జరుపుతామన్నారు. 11న తెలంగాన సాహిత్యదినోత్సవం ఉంటుందని కవులు పాల్గొని కవితలను వినిపించాలన్నారు. 12న తెలంగాణ రన్ భారీ ఎత్తున చేపడుతామన్నారు. 13న మహిళ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహిస్తామని, 14న వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించి వచ్చిన మార్పులను వివరిస్తామన్నారు. 15న పల్లెప్రగతిలో భాగంగా జెండాను ఎగురవేయడం జరుగుతుందన్నారు. 16న పట్టణ ప్రగతిని చేపడుతున్నట్లు తెలిపారు. 17న తెలంగాణ గిరిజన దినోత్సవం ఉంటుందని, 18న మంచి నీళ్ల పండుగ అతి వైభవంగా చేపడుతామని, 19న హరితోత్సవ కార్యక్రమం చేపట్టి మొక్కలునాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడుతామన్నారు. 20న తెలంగాణ విద్యార్థి దినోత్సవం ఉంటుందని, 21న ఆధ్యాత్మిక దినోత్సవం ఉంటుందని, 22న అమరవీరుల సంస్కరణ దినోత్సవం ఘనంగా ఊరూరా జరుపుతామన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో అధికారులందరు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకరావాల న్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాషఅభినవ్, డేవిడ్, ఏఎస్‌పి చెన్నయ్య, జెడ్పిసిఈవో రమాదేవి, డిఆర్‌డిఒ సన్యాసయ్య, నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు భరోసాగా బిఆర్ఎస్ ప్రభుత్వం

మరిపెడ, మే31, (ప్రభాతవార్త)



బాధితులకు భరోసాగా బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని లచ్చతండా గ్రామపంచాయతీ పరిధిలోని సోమ్లతండాకు చెందిన గుగులోతు విజయ్ ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతానికి గురై రెండు చేతులు పోగొట్టుకున్న క్రమంలో విద్యుత్‌శాఖ నుండి మంజూరైన రూ.3.92లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టంకాట్టాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్కు, మాజి ఎంపిపి వెంకన్న, ఎస్ సి నరేష్, డిఈ మధుసూదన్, ఏడి లోక్‌నాథ్‌రెడ్డి, ఎఈ పావని తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో నిధుల గోల్‌మాల్‌పై ఘర్షణ

-సర్పంచ్‌పై దాడిచేసిన వ్యక్తి

-పోలీస్‌స్టేషన్‌కు చేరిన పంచాయితీ

మహబూబాబాద్ రూరల్, , (ప్రభాతవార్త)

ప్రభుత్వం మంజూరు చేసే నిధులను గ్రామాభివృద్ధికి సర్పంచ్ బానోత్ సుమన్ వినియోగించకుండా దుర్వినియోగం చేస్తున్నాడనే నేపంతో గత కొద్దిరోజుల క్రితం మండలంలోని కంబాలపల్లి గ్రామశివారు మొట్లతండా గ్రామపంచాయతీకి చెందిన వరె వెంకన్న, యాసాల్ల లింగయ్యలు సమాచార హక్కుచట్టం ద్వారా అధికారులకు ధరఖాస్తు చేశారు. ఇది ఇలా



ఉండగా సర్పంచ్ సమాచార హక్కుచట్టం కింద ధరఖాస్తు చేసుకున్న వ్యక్తులను ఫోన్‌ద్వారా గత కొద్దిరోజుల క్రితం అసభ్య పదజాలంతో బూతులు తిట్టడం జరిగింది. దీంతో బుధవారం గ్రామసభ నిర్వహించగా అదేసమయంలో ఆ గ్రామానికి చెందిన వరె మహేష్ అనే వ్యక్తి గ్రామాభివృద్ధికి సంబందించిన నిధులను దుర్వినియోగం చేయడమే కాకుండా సమాచారహక్కు చట్టం కింద తెలుసుకోవాలని ధరఖాస్తు చేసుకుంటే నోటికొచ్చినట్లు మాట్లాడుతావా అంటూ సర్పంచ్‌పై దాడిచేశాడు. దీంతో గ్రామసభ రసాబసగా మారింది. ఇంతలోనే గ్రామసభకు వచ్చిన ప్రజలు ఇరువురిని అదుపుచేయడంతో ఘర్షణ సద్దుమణిగింది. అందుకు దాడిచేసిన వ్యక్తులపై రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు సర్పంచ్ సుమన్ తెలిపారు.

## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

మరిపెడ, మే31, (ప్రభాతవార్త)



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జూన్ 5న విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించాలని విద్యుత్‌శాఖ ఎస్ సి నరేష్ అధికారులను ఆదేశిం చారు. బుధవారం విద్యుత్‌శాఖ కార్యాలయంలో మాట్లాడు తూ.. జూన్ 2నుండి 22వరకు ఉత్సవాలను పురస్కరించుకొని సబ్‌స్టేషన్లు, విద్యుత్ కార్యాలయాల్లో మామిడితోరణాలు, రంగురంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించి పండుగవాతావరణంలో జరుపుకోవాల న్నారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాకముందు విద్యుత్ ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉందో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిఈ మధుసూదన్, ఏడిఈ లోక్‌నాథ్‌రెడ్డి, ఏఈ పావని, జహుర్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

మహబూబాబాద్, మే31, (ప్రభాతవార్త)

ఆరుగాలం కష్టించి రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే కొనుగోలుచేయాలని డిసిసి మహబూబాబాద్ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య మురళీనాయక్‌లు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రైతులు ఆహర్నిశలు కష్టపడి ఎండనకా వాననకా సంవత్సరం మొత్తం కష్టపడి పండించిన పంటను కొనడానికి ప్రభుత్వం ఎందుకు ముందుకు రావట్లేదని ధ్వజమెత్తారు. అకాల వర్షాలతో రైతులు ఐకెపి సెంటర్‌లో పోసిన ధాన్యం నెలలు గడిచినా కాంటాలు పెట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక పక్క ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెబుతూ మరోపక్క నెలలు గడిచినా కొనేనాదుడే కరువయ్యాడని ఎద్దేవా చేశారు. రైతు కన్నీరు కారిస్తే రాష్ట్రానికి మంచిదికాదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి రైతు వెన్నుముక అంటూ మరోపక్క నేటి పాలకులు రైతుల నడ్డివిరుస్తున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో ఈ నిరంకుశ పాలనకు ప్రజలు తగిన గుణపాటం చెబుతారని హెచ్చరించారు.



అదేవిధంగా జూన్ 2నుండి రాష్ట్రంలో జరిగే అవతరణ ఉత్సవాల్లో అందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతిగ్రామంలో ఉత్సవాలు నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పోతురాజు, మాజి వార్డు కౌన్సిలర్ చెలమల నారాయణ, నెరుటి సురేష్, పర్కాల వెంకన్న పాల్గొన్నారు.

## హైమద్ కుటుంబానికి రవిచంద్ర పరామర్శ

డోర్నకల్, మే31, (ప్రభాతవార్త)



ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన ఎండి హైమద్‌ పాషా కుటుంబ సభ్యులను బుధవారం బిఆర్ఎస్ నియో జకవర్గ నాయకులు డి ఎస్ రవిచంద్ర పరామర్శిం చారు. సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. హైమద్ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. ఆయన వెంట మండలపార్టీ అధ్యక్షుడు నున్న రమణ, చైర్మన్ వీరన్న, కౌన్సిలర్ జనార్ధన్, పర్విన్, సుల్తానా, సత్తిరెడ్డి, బిక్షంరెడ్డి తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మహబూబాబాద్, మే31, (ప్రభాతవార్త)

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రవేశపెడుతున్న అభివృద్ధి పతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై నియోజకవర్గ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో గడిచిన తొమ్మిదేళ్లలో ముఖ్యమంత్రి నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం కళ్లముందు కనిపిస్తుందన్నారు. సంక్షేమరంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఉత్సవాల్లో అన్నివర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉత్సవాల ఇంచార్జి అధికారి సూర్యనారాయణ,మున్సిపల్ చైర్మన్ పాల్వాయి



రామ్మోహన్‌రెడ్డి, కేసముద్రం ఎంపిపి చంద్రమౌళి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, సినియర్ నాయకులు మార్నేని వెంకన్న, గద్దె రవి, మాలే నాగేశ్వర్‌రావు, విజయ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హామీతో వివోఏల సమ్మె విరమణ

మహబూబాబాద్, మే31, (ప్రభాతవార్త)

ఐకెపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని గత 45రోజులుగా కొనసాగిన నిరవధిక సమ్మెను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇచ్చిన హామి మేరకు విరమిస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. బుధవారం వెలిశాల సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సిఐటియు రాష్ట్రబృందం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో జరిగిన చర్చల సందర్భంగా వివోఏల శ్రమను ప్రశంసిస్తూ సమస్యలను ముఖ్యమంత్రి, సెర్ప్ సిఈవో దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చారన్నారు. జూన్ 2నుండి జరిగే రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో విఓఏలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ నేపథ్యంలో సమ్మె విరమించి విధులకు హాజరవనున్నట్లు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, వివోఏల జిల్లా కన్వీనర్ చింత మౌనిక, నీలం కృష్ణవేణి, పురుషోత్తం, శ్రీలత, ఆకుల వసంత, వినోద, సతీష్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## గీత బీమా దరఖాస్తు గడువును పొడిగించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే31, (ప్రభాతవార్త)

గీత భీమా ధరఖాస్తు గడువును పొడిగించాలని గౌడసంక్షేమసంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ బూరుగు శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. గీత భీమా పథకంలో గీత కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. వారం రోజుల గడువు ఇవ్వకుండానే గీతకార్మికుల ఆధార్‌కార్డులు ఎక్సైజ్ అధికారులకు ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశాల జారీచేయడంతో గీత కార్మికులు అయోమయంలో పడిపోయారన్నారు. వెంటనే రాష్ట్రప్రభుత్వం పునరాలోచించి భీమాగడువును పెంచాలని డిమాండ్ చేశారు.

# ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

**ఎమ్మెల్యే రెడ్యానాయక్**

నర్సింహులపేట, మే 31,(ప్రభాతవార్త



దోర్నకల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగ తీర్చిదిద్దు తామని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని జగ్గుతండ, అమీర్య తండ, నీలికుర్తి స్టేజీ, కొత్త జగ్గుతండ, చింతల తండ, లావుడ్యతండ, పెద్దనాగారం స్టేజీ గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ది పనులకు ప్రారంభో త్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మాట్లాడుతూ.... కెసిఆర్ ముఖ్య మంత్రి అయ్యాక అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాలను అందిస్తున్నారన్నారు. ఈ సంక్షేమ పథకాలు దేశంలోనే ఏరాష్ట్రంలో లేవన్నారు. మ్యానిఫెస్టోలో లేని పథకాలను సైతం ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజల బాధతెల్సిన వ్యక్తిగా అమలు చేస్తు ప్రజలచే శభాష్ అనిపించుకుంటు న్నాడన్నారు. ఇంటింటి కేసిఆర్ సంక్షేమాలు పెన్షన్, కళ్యాణలక్ష్మి, షాధీముబారక్, రైతులకు పంట పెట్టుబడి, బీమా, ఇండ్లు, ఉద్యోగాలు ఇలా ఏదో ఒక్కటి ప్రజల ఇంటికి చేరుతు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు అజ్మీర లక్ష్మి, హోలీ, పులిచింత కలమ్మ, ఎంపిటీసి నాయకి, భారాస మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్, జిల్లా నాయకులు టేకుల యాద గిరిరెడ్డి, వేస్ చైర్మెన్ దేవేందర్, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మేర్గు శంకర్, పిఏసిఎస్ చైర్మెన్ రాము, వైస్ చైర్మెన్ సంజీవరెడ్డి, రైతు సంఘం సభ్యులు తోట సురేష్, రవీందర్, పుల్లయ్య, వీరస్వామి, వంశీనాయక్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

**అవినీతికి పాల్పడితే చర్యలు :**

ప్రభుత్వం ప్రవేశపెట్టె సంక్షేమ పథకాల్లో అవినీతి అక్రమాలకు ప్పాడితే చర్యలు తప్పవని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. పెద్దనాగారం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామంలో అభివృద్ది ఇప్పించడంలో డబ్బులు అడుగుతున్నారని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగ ఎమ్మెల్యే కల్పించుకుని ఎవ్వరైనా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ అక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# తొర్రూరు వార్త

## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ : ఎన్జిఎఫ్

నెల్లికుదురు, మే 31, ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామంలో బుధవారం మృతుల కుటుంబాలకు బ్రాహ్మణకొత్తపెల్లి ఎన్జిఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో కుటుంబానికి 50కేజీల చొప్పున బియ్యం అందచేసినట్లు సంస్థ అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గ్రామానికి చెందిన షేక్ హుస్సున్, చిర్ర వెంకటమ్మ కుటుంబాలను పరామర్శించి వారికి చిరు సహాయంగా బియ్యం అందచేశామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి తాళ్ళ మహిపాల్రెడ్డి, కోశాధికారి సింగారపు యాకేష్ సభ్యులు ప్రభాకర్రెడ్డి, బొల్లు అశోక్, జెల్ల ఉపేందర్, షేక్ అజీమ్, వేములకొండ ఉమేష్లతోపాటు గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలపై చర్చకు సిద్ధం

తొర్రూరు రూరల్, మే31, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోళ్లలో చోటుచేసుకున్న అవకతవకలపై చర్చించేందుకు కాంగ్రెస్పార్టీ సిద్దంగా ఉందని, రైతులకు మోసం జరుగడంలేదని నిరూపించడానికి బిఆర్ఎస్ నాయకులు సిద్దంగా ఉన్నారా అని కాంగ్రెస్ టిపిసిసి సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్రావు చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ సర్పంచ్లు అనాలోచిత విమర్శలు చేశారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్యాయం జరుగబట్టే అమ్మాపురంలో రైతులు రోడ్డెక్కారని గుర్తుచేశారు. బిసిసెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకుడు నలమాస సమ్మయ్యలు సవాల్ విసిరారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో బిఆర్ఎస్ సర్పంచ్ల విమ ర్శలను నిరసిస్తూ బుధవారం వారు మాట్లా డుతూ.. మండలం లోని అన్ని కొనుగోలు కేంద్రాలపై మిల్లుల్లోరైతులను నిలువునా మోసగిస్తున్నారని మాజీ ప్రతి సీజన్లో రైతులు దోపిడికి గురవుతున్నారని, రైతుల పక్షాన దోపిడిని ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకునిపై బురుదజల్లడం దారుణమన్నారు. అధికారపార్టీ నాయకులకు దమ్ముంటే ఏగ్రామంలోనైనా రచ్చబండ ఏర్పాటు చేసి రైతులసమక్షంలో నిజనాజలపై బహిరంగ చర్చ జరుపాలని ఆ చర్చలో సోమేశ్వర్రావు చెప్పింది నిజంకాకపోతే దేనికైనా సిద్దమన్నారు. నిరాధ్రైన ముత్తినేనిపై చౌకబారు విమర్శలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కాంగ్రెస్పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులను కంటికిరెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్, వెలికట్ల గ్రామ వార్డుసభ్యుడు పబ్బాల రాము తదితరులు పాల్గొన్నారు..

## వాహనం ఢీకొని వ్యక్తి మృతి

తొర్రూరు రూరల్, మే 31, ప్రభాతవార్త



మండలంలోని మాటేడు గ్రామశివారులో బుధవారం బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై రాంజీనాయక్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య సంధ్య, తల్లి విజయ, కొడుకు, కూతురు ఉన్నారు.

## ఎంపి రవిచంద్ర సమక్షంలో బిఆర్ఎస్లో చేరిక

ఇనుగుర్తి, మే 31, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తూరి యాదగిరి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వివరాల్లోకి వెళ్తే ఖమ్మంలోని ఎంపి రవిచంద్ర క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ గ్రూపు రాజకీయాలకు విసుకుచెంది తాను బిఆర్ఎస్లో చేరుతున్నట్లు యాదగిరి తెలుపగా, ఎంపి రవిచంద్ర గులాభి కండువ కప్పి పార్టిలోకి ఆహ్వానించారు.

## ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

దంతాలపల్లి, మే31, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఐ ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అలువాల వీరయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేసినందునే ధాన్యం తడిసి ముద్దైందని ఆరోపించారు. దీనికి ప్రభుత్వమే పూర్తిబాధ్యత వహించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో డ్రైవర్ల పాత్ర చాలా గొప్పది

మంథని - ప్రభాతవార్త

సమాజంలో డ్రైవర్ల పాత్ర చాలా గొప్పదని నిత్యం అనేక మందిప్రజల ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వారిని గమ్య స్థానాలకు చేర్చుతారని అలాంటి వారి జీవితాలకు భద్రత అవసర మని బిజెపి రా ష్ట్రనాయకుడు చందుపట్ల సునీల్రెడ్డి అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని శ్రీమహాలక్ష్మి గార్డెన్స్లో నిర్వహించిన కార్యక్రమంలో మంథని ప్రాంతంలోని వివిధ డ్రైవర్లకు చందుపట్ల అనసూయమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా ప్రమాదభీమాతో పాటు ఐడెంటీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో డ్రైవర్ పాత్ర చాలా గొప్పదని ఎన్నో కష్టాలు పడుతూ జీవితాలను సాగిస్తున్నారని డ్రైవర్లకు తనవంతుగా ప్రమాదభీమాను అందించటం సంతోషంగా ఉందన్నారు. ఇంకా ఎవరైన ప్రమాదభీమా చేయించుకోలేని వారు ఉంటే తమ కార్యాలయంలోని సిబ్బందిని కలిసి వివరాలు అందించాలన్నారు. డ్రైవర్ల కష్టసుఖాల్లో పాలుపంచుకోవటం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. గత 12 సంవత్సరాల నుండి మంథని ప్రాంతంలో మార్పుకోసం ప్రజలు చూస్తున్నారని గత పాలకుల అసమర్ధతతో ఈప్రాంతం ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. నియోజకవర్గం ప్రజలు ఒకసారి తనకు ఎమ్మెల్యే గా అవకాశం కల్పిస్తే అట్టడుగు వర్గాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. గతపాలకులు మంథని ప్రాంతానికి ఒక మంచి ఆసుపత్రి, పరిశ్రమను తీసుకరాలేకపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఊపి జిల్లా అధ్యక్షుడు కీసరి సదయ్య, ఉపాధ్యక్షుడు గుర్రాల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి నరేష్, జిల్లా ఇంఛార్జీ గుండవేన స్వామి, మండల అధ్యక్షుడు బండెల శ్రీనివాస్, కుమార్, రవీందర్, రేపాక శంకర్, బి.సాగర్, బూడిద గట్టయ్య, రాం శ్రీనివాస్, బూడిద జైపాల్, కోరబోయిన మల్లిక్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో పౌరహక్కుల దినోత్సవం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :

ఇల్లందకుంట మండలంలోని మల్యాల గ్రామంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని మండల తహసీల్దార్ టి.మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టాలపై, పౌరహక్కులపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి సోదరభావంతో జీవించాలని సూచించారు. దళిత కాలనీల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పాలకమండలి సభ్యులు, సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రావు, వీఆర్ఏలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిఇఆర్ క్లబ్లో ఆటల పోటీలు

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 ఏరియా సిఇఆర్ క్లబ్లో బుధవారం యైటింక్లయిన్కాలనీ, పోతనకాలనీ మహిళలకు, పిల్లలకు ఆటల పోటీలను నిర్వహించారు. ఆర్జీ 2 సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. మహిళలకు, పిల్లలకు బాంబే ఇన్ సిటీ, బాల్ త్రో, బాల్ ఇన్ ద బాస్కెట్, మ్యూజికల్ చైర్ తదితర పోటీలను నిర్వహించారు.

# తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

కేసముద్రం, మే 31, ప్రభాతవార్త

అకాల వర్షాలకు తడిచిన ధానా ్యన్ని ప్రభుత్వ మద్దతు ధరకే కొనుగోలు చేయాలని సిపిఐ మంల కార్యదర్శి చొప్పరి శేఖర్ కోరారు. మండలంలోని కొనుగోలు కేంద్రాలను బుధవారం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి గంగుల కమలాకర్ ఇచ్చిన హామీ ప్రకారం తడిచిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం ఖరీదు చేయాలన్నారు. వీరిచ్చిన హామీలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో కాంటాలు కాక, కాంటాలు పూర్తయిన ధాన్యాన్ని ఎగుమతి చేసేందుకు లారీలు దొరకక రైతులు రోజుల తరబడి ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతుల గోసను



అర్థం చేసుకొని ఇప్పటికైనా సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి రైతుకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పొగాకు వినియోగం ఆపివేయాలి




గూడూరు, మే 31, ప్రభాతవార్త

మనిషి ప్రాణాలను హరించే పొగాకు దాని ఉత్పత్తుల వినియోగాన్ని వెంటనే మానేయాలని గూడూరు సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ వీరన్న, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ భరత్‌రెడ్డిలు అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్స వాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక సిహెచ్‌సి ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పొగాకు వాడకం వల్ల సంభవించే అనర్థాలను వివరించారు. మనకు ఆహారం కావాలి..పొగాకు కాదు అనే నినాదంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ మే 31ని నో టొబాకో డే గా ప్రకటించిందన్నారు. అనేక శారీరక రుగ్మతలకు కారణభూతమయ్యే పొగాకును ఉపయోగించడమే కాకుండా రైతులు సాగు చేయకుండా ఉండాలని, ప్రత్యామ్నాయ సాగు మార్గాలను ఎంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుప త్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం

గూడూరు, మే 31, ప్రభాతవార్త

మండలంలోని చక్రుతండాకు చెందిన నూనావత్ మల్సూ ర్ అనే వ ్యక్తి బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ బానోతు మంగబాలాజీనాయక్ పరామర్శించారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా రూ.2వేలు ఆర్థికసాయమందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింబాతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

గూడూరు, మే 31, ప్రభాతవార్త

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వేసవి సెలవుల్లో నెలరోజుల పాటు ఇచ్చిన ప్రతే ్యక శిక్షణ ద్వారా తెలుసుకున్న విశయజ్ఞానం ఆధారంగా వచ్చే విద్యాసంవత్స రంలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని శిక్షణాశిబిర నోడల్ అధికారి చందా కోరారు. మే 6 నుండి 31 వరకు గూడూరు బాలుర ఉన్నతపాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శిక్షణా తరగతుల్లో విద్యా సంబంధిత అంశాలైన గణితం, ఆంగ్లం, భౌతికశాస్త్రాల యొక్క హౌలిక భావనలను పలువురు ప్రధానోపాధ్యాయులతో పాటు 15 మంది విషయ నిపుణులు విద్యార్థులకు వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీర భిక్షపతి, పొడెం కాంతారావు, ఏ.స్వరూప, సోహాన్‌బీ, పూల్‌సింగ్ పాల్గొన్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో బుధవారం స్థానిక డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో బుధవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఏరియా సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై రంగవల్లులను తిలకించారు. ఉత్తమంగా ఉన్న రంగవల్లులకు బహుమతులు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, లేడీస్ క్లబ్ సభ్యులు సుజన, లత, యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలు తదితరులున్నారు.

## మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం

గూడూరు, మే 31, ప్రభాతవార్త



మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సికి భవన సముదాయ నిర్మాణం కొరకు సాధ ్యమైనంత త్వరలో టెండర్లు పిలిచేందుకు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ రా ష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి తన్నీర్ హరీష్‌రావుకు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు బుధవారం వరంగల్ పర ్యటనకు వచ్చిన మం త్రి హరీష్‌రావును కలిసిన భరత్‌కుమార్‌రెడ్డి వినతిపత్రం అందజేసారు. తమ వినతికి మంత్రి సానుకూలంగా స్పందించారని, పిహెచ్‌సి భవన సముదాయ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయడంతో పాటు త్వరలో టెండర్ పిలిచేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చిన మంత్రికి భరత్‌కుమార్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## శుభకార్యాల్లో పాల్గొన్న మంథని మున్సిపల్ చైర్ పర్సన్



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం జరిగిన శుభకార్యాల్లో మంథని మున్సి పల్ చైర్ పర్స న్ పుట్ట శైలజ పాల్గొ ్గన్నారు. మండలంలోని ఖమల్మంపల్లి గ్రామంలో రావుల శేఖర్ గృహ ప్రవేశ కార్యక్రమంలో మంథని మున్సి పల్ చైర్ పర్స న్ పుట్ట శైలజ పాల్గొన్నారు. ఆమె వెంట ఎంపిటిసి అల్లం తిరుపతి, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ల బొల్లంపల్లి రమేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లం దినేష్, బిఆర్ఎస్ నాయకులు ఉగ్గె మొగిలి తదితరులున్నారు. అదేవిధంగా ఓడేడు గ్రామానికి చెందిన విలేకరి పొలం చిరంజీవి స్వాతి దంపతుల కుమార్తె రాహిత్య నూతన వస్త్రాలంకరణలో పాల్గొని మున్సి పల్ చైర్ పర్స న్ శైలజ పాల్గొని ఆశీర్వదించారు. ముత్తారంలోని వెంకటలక్ష్మి పంక్షన్ హాల్‌లో తోట రాధమ్మ కీ॥శే గట్టయ్య కుమార్తె రవళి వంశీల వివాహ వేడుకల్లో, అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో ఏగోలపు సమ్మయ్య కుమార్తె సహస్ర సురేందర్ వివాహ వేడుకల్లో మంథని మున్సి పల్ చైర్ పర్స న్ శైలజ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు రూ.25వేల విరాళం



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశా లకు బుధవారం లయన్స్ క్లబ్ పెద్దపల్లి ఎలైట్ సెక్రటరీ సతీష్ రెడ్డి కుమారుడు శన్విత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పాం ఠశాలకు 25వేల రూపాయలు మరమ్మత్తుల కోసం విరాళంగా ప్రబంధకారిణి సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ వేల్పూరి సంపత్ రావు, సెక్రటరీ సరస్వతి మందిర్ సహ కార్యదర్శి సతీష్ రెడ్డి, సరస్వతి శిశు మందిర్ ప్రబంధకారిణి సభ్యులు ప్రెసిడెంట్ రేకులపల్లి శశాంక, ఉపాధ్యక్షులు తుడుపునూరి వెంకటేశం, సెక్రటరీ కావేటి రాజగోపాల్, ట్రెజరర్ బొడ్ల మహేష్, హనుమంత రావు, ప్రిన్సిపాల్ లక్ష్మణ్ తదితరులున్నారు.

## ఆలయంలో ఏకాదశి వేడుక



గూడూరు, మే 31, ప్రభాతవార్త

పవిత్ర ఏకాదశి దినాన్ని పురస్కరించుకొని గూడూరులోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో బుధవారం స్వామి వారికి ప్రతే ్యక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి వేణుగోపాలాచార్యులు వేద మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు చేయడంతో పాటు స్వామివారి ఉత్స వ విగ్రహానికి పంచామృత అభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారికి అర్చన అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేసారు. ఆలయ కమిటి ప్రతినిధులు, దాతలు పలువురు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# మైలారం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

రాయపర్తి, మే 31, ప్రభాతవార్త

మైలారం గ్రామం నన్ను కష్ట కాలంలో ఆదుకుంది.అనేక సందర్భాలలో నాకు అండగా నిలిచింది.మైలారం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు బుధవారం మండలంలోని మైలారం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వాముల వారి విగ్రహ ప్రతిష్టాపన,ధ్వజారోహణ కార్యక్రమాలలో మంత్రి ఎర్రబెల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ తాను వర్ధన్నపేట పాలకుర్తి నియోజకవర్గం ఎంపీగా ఒకసారి గెలిచినా అన్ని సందర్భాలలో రాయపర్తి మండలం మైలారం గ్రామం తనకు అన్ని విధాలుగా అండగా నిలిచిందని పేర్కొన్నారు.మైలారం ప్రజల రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని అందుకే మైలారం గ్రామంలో సీతారామచంద్రస్వామి దేవాలయ పునరుద్ధరణకు 20 లక్షల రూపాయలు గ్రామంలో అంతర్గత రోడ్లకు 20 లక్షల రూపాయలు దేవాలయ పూజారి నివాసం కోసం రెండు గదుల ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు.దేవాలయంలో నిత్యపూజలు జరగాలని గ్రామంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.గతంలో మైలారం గ్రామంలో పూర్తిచేసిన అభివృద్ధిని మంత్రి ప్రజలకు వివరించారు.గ్రామాల అభివృద్ధికి గ్రామాలకు చెందిన ఆర్థికంగా బాగా ఎదిగిన వారు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునవాత్ నరసింహ నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉపాధ్యక్షులు గబ్బేట బాబు, పాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, సర్పంచ్ లేతకుల సమతియాదవ రెడ్డి, ఎంపిటిసి గాడిపెల్లి వెంకన్న, ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, సింకినేని ఎల్లస్వామి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయిన ధాన్యం

## కాంటాలు పెట్టడంలో అలసత్వం

## లారీల కొరత అధికారుల నిర్లక్ష్యమే

## రోడ్డెక్కిన రైతులు

మహబూబాబాద్ రూరల్, మే31, ప్రభాతవార్త

ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే సమయంలో ప్రభుత్వ అధికారులు రైతుపండించిన ప్రతి గింజను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని చెప్పడం జరిగింది. కాని అందుకు భిన్నంగా కొనుగోలు కేంద్రాలల్లో ఉన్న ధాన్యాన్ని తేమ, తాలు, ఇతర కారణాలతో రోజుల తరబడి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తూర్పారబట్టిన తర్వాతనే రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వస్తున్న క్రమంలో ఇప్పటికి కొనుగోలు కేంద్రాలల్లో ధాన్యం కాంటాలు పెట్టకుండా అలాగే ఉండడంతో ఆందోళన చెందుతూ రైతులు బుధవారం మండలంలోని ముడుపుగల్ గ్రామంలో ఉన్న కొనుగోలు కేంద్రం సమీపాన మహబూబాబాద్-కేసముద్రంకు వెళ్లే ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. సంబందిత శాఖ అధికారులు అక్కడకు చేరుకొని ధాన్యాన్ని త్వరితగతిన కాంటాలు పెట్టి పూర్తిచేస్తామని హామి ఇచ్చినప్పటికీ రైతులు ఆందోళన విరమింపచేయకపోవడంతో వెంటనే రూరల్ ఎస్సై రాంచరణ్ రైతులతో మాట్లాడి సాయంత్రంలోగా లారీలు పంపించి కాంటాలు పెట్టాలని అధికారులను కోరగా అందుకు రైతులు ఆందోళనను విరమించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి తండ సందీప్ మాట్లాడుతూ.. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# తెలంగాణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై సమీక్షా సమావేశం

## విధి విధానాలను సూచించిన పీవో అంకిత్





ఏటూర్‌నాగారం, మే 31, ప్రభాతవార్త:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జూన్ 2 నుండి 22 వరకు నిర్వహించే కార్యక్రమాలపై ఐటిడిఏ పీవో అంకిత్ వివిధ శాఖల అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీ నుంచి 22 వరకు ఐటిడిఏ కార్యాలయం గిరిజన మ్యూజియం మేడారం మరియు గిరిజన భవనాలన్నింటినీ ఇంజనీరింగ్ విభాగం ద్వారా లైటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జూన్ 9న తెలంగాన సంక్షేమ కార్యక్రమాల దినోత్సవం సందర్భంగా గిరి వికాసం పథకాలు మరియు ఎంఎస్ఎంఇ తదితర పథకాల వివరాలను వివరిస్తూ సంబంధిత సంక్షేమ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. 9 సంవత్సరాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రత్యేక సమావేశ ప్రదేశాలలో వివరించాలన్నారు. జూన్ 12వ తేదీన అన్ని పాఠశాలల పున ప్రారంభం సందర్భంగా ప్రజా ప్రతినిధులను, అధికారులను, తల్లిదండ్రులను ఆహ్వానించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు నోట్‌బుక్స్‌లు, స్కూల్ బ్యాగ్‌లు, యూనిఫామ్‌లు మొదలైనవి పంపిణీ, పాఠశాలల అలంకరణలు చేయాలని సూచించారు. గిరిజన సంక్షేమ సంస్థలలో విద్యార్థులకు అందించిన మౌలిక సదుపాయాలను వివరించాలని సూచించారు. జూన్ 17న గిరిజన దినోత్సవం సందర్భంగా ఐటిడిఏ స్థాయిలో గ్రామ పంచాయతీ ఆవాస స్థాయి సమావేశాలు నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాలపై బ్యానర్లు, బ్రోచర్లు, పంపిణీ చేయాలన్నారు. గ్రామాలలో తలపెట్టిన మౌలిక సదుపాయాలు పలు జిల్లాలలోని , మండలాల వారిగా మంజూరైన గ్రామ పంచాయతీ భవనాల శంకుస్థాపన మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను, జెడ్పీ చైర్మన్, ప్రజా ప్రతినిధులను, ఆహ్వానించే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. 19న హరిత దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలో మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 20 తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా గిరిజన సంక్షేమ విద్యా సంస్థలు, మరియు గురుకుల విద్యా సంస్థలలో ఏర్పాట్లు ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూ డీడీ పోచం, ఎర్రయ్య, డిటిడిఓ ప్రేమ కళ, ఇఇ హేమలత, డిఇ సంపత్ కుమార్, రామిరెడ్డి, ఏటిడిఓలు దేశిరామ్, సత్యవతి, భాస్కర్, ఏసీఎంఓలు రవీందర్, ఈరులాల్, శ్రీరాములు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏకలవ్య గురుకుల పరీక్ష ఫలితాలు విడుదల



మహబూబాబాద్, మే31, ప్రభాతవార్త

ఏకలవ్య గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్ష 2023-24 ఫలితాలను బుధవారం మహబూబాబాద్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర గిరిజన, స్త్రీ,శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రవేశ పరీక్షకు రూ.8383మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 7252మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. వీరిలో మొదటివిడుతలో 1347మంది విద్యార్థులు అడ్మిషన్ గైడ్‌లైన్ ప్రకారం 23గురుకులాల్లో సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. సీట్లు సాదించిన విద్యార్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గురుకులాల సంఖ్య పెరిగిందన్నారు. రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాలను మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సిఎం కేసీఆర్ పాలనలో 1లక్ష 35వేల మంది విద్యార్థులు గురుకుల విద్యను అభ్యసిస్తున్నామన్నారు. జూన్ 24నుండి 4లక్షల ఎకరాలకు పోడుపట్టాలు ఇవ్వనున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గిరిజనుల అభివృద్ధి జరిగిందన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేయడం, జిపి బిల్డింగ్‌లు నిర్మించడం, గిరిజన తండాల్లో రోడ్లు, 10శాతం రిజర్వేషన్, బంజార ఆత్మగౌరవ భవనాలు, గురుకులాల ఏర్పాటుతోపాటు అనేక కార్యక్రమాలు చేపట్టి సిఎం కేసీఆర్ గిరిజనులకు స్వర్ణయుగాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ ఫలితాల్లో జిల్లాకు చెందిన కిరణ్ రాష్ట్రంలో మొదటిర్యాంకు సాధించగా, హలావత్ ఉమేష్ రాష్ట్ర ద్వితీయ ర్యాంకును సాధించారు. విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి కృషిచేసిన అధికారులను, ఉపాధ్యాయులను మంత్రి అభినందించి ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య విద్యాలయాల ఓఎస్‌డి స్వర్ణలత, డిప్యూటి సెక్రటరీ చంద్రశేఖర్, ఆర్‌సిఒ రాజ్యలక్ష్మి, శ్రీనివాస్, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేసిన డీఎంఅండ్ హెచ్‌వో



రఘునాథపల్లి, మే31 ప్రభాతవార్త :

నూతనంగా బాధ్యతలు చేపట్టిన జనగామ జిల్లా డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ప్రశాంత్ బుధవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా డెలివరీ రూమ్, లాబరేటరిని పరిశీలించిన అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా మండలంలోని నిడిగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు క్యాంపు వదనదకు వెళ్లి సందర్శించారు. ఆయనతోపాటు ప్రోగ్రాం అధికారి డాక్టర్ భాస్కర్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్, డాక్టర్ రవితేజ, డాక్టర్ శ్రీతేజ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు చుక్కెదురు...

## కేసిఆర్ ఏం చేశాడని ప్రశ్నించిన మహిళా

## పెన్షన్ ఆపివేస్తానని హెచ్చరించిన ఎమ్మెల్యే

నర్సింహులపేట, మే 31,ప్రభాతవార్త

మండలంలోని గోపాతండ గ్రామపంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేయడానికి ఎమ్మెల్యే రెడ్యానాయక్ వచ్చిన సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను గురించి పొగడ్తున్న క్రమంలో సమావేశంలో నుండి ఓ మహిళ లేచి నిలపడి కేసిఆర్ ఏం చేశాడని ప్రశ్నించడంతో ఎమ్మెల్యే ఆమహిళాపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీ కార్యదర్శిని పిలిచి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఈమెకు అక్కర్లేదు ఈమే పెన్షన్ తొలగించండని ఆదేశించారు.